TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజ్‌గిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 130 ISSUE NO : 130 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శుక్రవారం, అక్టోబర్ 17 2025 Friday,october,17,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-





## జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

- ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి
- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం
- కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**కర్నూలు,అక్టోబర్ 16:** జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూ పించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' మిగతా2లో...



## మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం

**సూపర్ జిఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే...**

**21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు**

**కర్నూలు సభలో సిఎం చంద్రబాబు ప్రశంసలు**

**కర్నూలు, అక్టోబర్ 16:** సూపర్ జిఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ఇది ప్రారంభం మాత్రమే అని ఏపీ సిఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మిగతా2లో...

## మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

**కొండా సురేఖకు మీనాక్షి మీనాక్షి నటరాజన్ హెచ్చరిక**



**హైదరాబాద్,అక్టోబర్16:** తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు.

మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

- న్యాయనిపుణులతో చర్చించి ముందుకు
- స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత
- కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలు మంజూరు
- మెట్రో రెండో దశపై సిఎస్ ఆధ్వర్యంలో కేబినేట్ సబ్‌కమిటీ
- డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు
- తెలంగాణ కేబినేట్ భేటీలో కీలక నిర్ణయలు...హాజరు కాని కొండా సురేఖ



**హైదరాబాద్,అక్టోబర్16:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల మిగతా2లో...




## వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

**వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?**

**చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా**

**చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం**

**ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి**

**లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జనార్ హెచ్చరిక**

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం**

**పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు**







## మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

**ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు**

**లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు**


**ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావో యిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

**- ఇప్పుడు ఇసికి ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు**




**హైదరాబాద్,అక్టోబర్16:** జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్, జూబ్లీహిల్స్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటో చోరీపై హైకోర్టులో బీఆర్‌ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారణ జరిగింది. బీఆర్‌ఎస్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబంధంలేని వారు ఓటరు జాబితాలో చేరారని తెలిపారు. బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించామని వాదనలు మిగతా2లో...




## బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

**స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ**

**పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన**

**హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం**

**50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య**

**ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ**

# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ. 13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. ఢిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం – షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

# శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం**

**పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు**



**శ్రీశైలం, అక్టోబర్ 16:** కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికా ర్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్క రించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు.లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

# బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట



**న్యూఢిల్లీ: అక్టోబర్ 16:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు అంశంపై సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం హైకోర్టుకు సూచి ంచింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చని చెప్పింది. 50 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆదేశిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని కొట్టివేసిం ది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో అమలుపై హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. స్టేను ఎత్తి వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌పీ వేసింది. అయితే ప్రభుత్వ వాదనలు వినడాని కంటే ముందే తమ వాదనలను కూడా పరిగణనలోకి హైకోర్టులో పిటిషనర్ మాధవరెడ్డి ఇప్పటికే కెవియట్ పిటిషన్ వేశారు.

# మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలందరూ ప్రయోజనం పొందుతున్నారు. మీరు జీఎస్టీ 2.0తో లబ్ధి పొందుతున్నారా? లేదా? అని సభకు హాజరైన ప్రజలను చంద్రబాబు అడిగారు. లబ్ధిపొందినవారు చప్పట్లు కొట్టాలంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. సూపర్ సేవింగ్స్ అనేది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు ఉంటాయి. 25 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ.. సీఎంగా, పీఎంగా ప్రజా సేవలో ఉన్నారు. 21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని ఉన్నారని ప్రశంసలు కురిపించారు. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు. చాలా మంది ప్రధానమంత్రులతో నేను కలిసి పనిచేశాను. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు చంద్రబాబు అన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.10 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. సరైన సమయంలో ప్రధాని మోడీ.. దేశానికి సరైన నాయకుడిగా ఉన్నారని ప్రశంసలు కురిపించిన ఆయన.. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు.. చాలా మంది ప్రధానమంత్రులతో కలిసి పనిచేశారు.. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు చంద్రబాబు.. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు.. నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో మనం 11వ స్థానం నుండి నాల్గో స్థానానికి ఎదిగామన్నారు.. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ మన సైనిక బలాన్ని నిరూపించింది.. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

# మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో సమసిపోయేట్లు చూద్దామని ఆమె చెప్పినట్లు సమాచారం.

# బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు వెళ్లాలని కేబినేట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీచేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్–2 టెండర్లపై చర్చించారు. మెట్రో ఫేజ్–2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు.పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిందని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు. 'రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశనుక్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినిపించారు. ఈసీ తరపు లాయర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని.. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

# వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

**హైదరాబాద్,అక్టోబర్16:** వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు.



# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో, నిర్మల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యశ్రీ మహిళా ఉత్పత్తిదారుల సంస్థ రూపొందించిన సూక్ష్మ హరిత ఆహారం తయారీ





నిర్మల్, తేదీ, అక్టోబర్, 16, 2025 ( నమస్తే భరత్ ప్రతినిధి ) :నిర్మల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో, నిర్మల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యశ్రీ మహిళా ఉత్పత్తిదారుల సంస్థ రూపొందించిన సూక్ష్మ హరిత ఆహారం తయారీ, మార్కెటింగ్ కార్యక్రమం అభినందనీయంగా సాగుతోంది. సుమారు 1500 మంది మహిళా రైతుల సభ్యత్వంతో ఉన్న ఈ ధాన్యశ్రీ సంస్థ, మహిళా రైతులను వ్యాపారవేత్తలుగా ఎదగే దిశగా ప్రోత్సహిస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులను నాణ్యమైన సేంద్రియ పద్ధతుల్లో విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారుచేసి మార్కెట్ చేయడం ద్వారా సంస్థ మరింత లాభాలు సాధించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఉదయపు నడకలో, సభ్యులకు సూక్ష్మ హరిత ఆహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఆహారంలో మైక్రో గ్రీన్స్‌ను చేర్చడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు, రక్తపోటు నియంత్రణలో ఉండడం, రక్తశుద్ధి, హిమోగ్లోబిన్ పెరుగుదలతో పాటు శరీరానికి అవసరమైన ఫైబర్, ఆంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా అందుతాయి.

మైక్రో గ్రీన్స్ వినియోగం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని డిఆర్డిఓ తెలిపారు. మహిళా రైతులు సేంద్రియ ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించడం సంతోషకరమని ఆమె పేర్కొన్నారు.

# పోషకాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- అంగన్వాడీ పిల్లలను తమ బిడ్డలుగా చూసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్














నిర్మల్, తేదీ, అక్టోబర్, 16, 2025- ( నమస్తే భరత్ ప్రతినిధి ) :నిర్మల్:- జిల్లాలో పోషణ మాసం ముగింపు వేడుకలు గురువారం పట్టణంలోని దివ్య గార్డెన్స్ లో ఘనంగా జరిగాయి. మాతా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు చేపట్టిన పోషణ మాసం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇది ఒక్క నెల కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో నిరంతరం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన పెంచేలా చర్యలు కొనసాగించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందుతోందని భరోసా కల్పించాలని అన్నారు. ప్రతి చిన్నారి అంగన్వాడీలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, గత నెల 17వ తేదీ నుంచి నేటివరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాల నివారణపై విస్తృత అవగాహన కల్పించామన్నారు. జిల్లాలోని 931 అంగన్వాడీల్లో ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం అందిస్తోందని, వైద్యారోగ్య శాఖ సహకారంతో గర్భిణీ స్త్రీలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని, బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే భవిష్యత్తులో పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగి, దేశ నిర్మాణానికి తోడ్పడతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు, సిబ్బందిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీల్లో వందశాతం పిల్లలకు పోషకాహారం అందుతోందని, శాఖకు సంబంధించిన సూచికల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సూచికల్లో మెరుగైన స్థానాన్ని నిలబెట్టేలా కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పండ్లు, సారెలు పంపిణీ చేసి సామూహిక సీమంతం నిర్వహించగా, చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు పోషకాహార స్టాళ్లను పరిశీలించి, టీచర్ల సృజనాత్మకతను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డిఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సీడీపీవోలు, సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే టిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

- దశాబ్ద కాలంలోనే అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో తెరాస పార్టీ జయ కేతనం
- తెరాస పార్టీ సీనియర్ నాయకులు



నమస్తే భరత్, రాజేంద్రనగర్, అక్టోబర్ 16 :తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెరాస పార్టీ లక్ష్యం అని గడచిన దశబ్ద కాలంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని మరల కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో తెరాస పార్టీ విజయకేతనం ఎగరవేయాలని అందుకోసం కార్యకర్తలందరూ సమిష్టిగా కలిసికట్టుగా కృషిచేసి తెరాస పార్టీ విజయదుందుభి మోగించాలన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో బుధవారం తెరాస నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇతర పార్టీలకు చెందిన వాళ్లు తెరాస పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తెరాస సీనియర్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం దశాబ్ద కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి దేశంలోని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయినటువంటి ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గడచిన పదేళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మరల టిఆర్ఎస్ పార్టీ విజయదుందుభి మోగించాలని అందుకు పార్టీ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ శంషాబాద్ మండలం మాజీ జడ్పిటిసి సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహనరావు, శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, రాజశేఖర్, కటికల చింటూ కొమ్ము కిరణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సకాలంలో సీ పీ ఆర్ చేస్తే ప్రాణాలను కాపాడవచ్చు,జిల్లా కలెక్టర్




నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ : అకస్మాత్తుగా గుండె పోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీ పీ ఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చు అని, ఈ సీ పీ ఆర్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు ఎం ఎల్ హెచ్ పి లకు సిపిఆర్ పై వేర్వేరుగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సిపిఆర్ చేయడం, నేర్చుకోవడం వల్ల సగటు మనిషి ప్రాణాలను ఆగిపోయిన గుండెల్లో రక్తప్రసరణను మళ్లీ పెంపొందించడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని సూచించారు. సిపిఆర్ చేయడం నేర్చుకొని సగటు వ్యక్తి యొక్క ప్రాణాన్ని కాపాడడానికి కృషి చేయాలని ఆరోగ్య శాఖలోని సిబ్బంది మాత్రమే కాకుండా సగటు మనిషి ఎవరైనా కూడా దీన్ని నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ శిక్షణ మొత్తాన్ని మహబూబ్ నగర్ నుండి వచ్చిన ఎంఐసియు డాక్టర్ రఘు రెడ్డి సి పి ఆర్ గురించి శిక్షణ ఇచ్చారు.ముఖ్యమైన అంశాలను వివరించారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. కార్యాలయంలో వైద్యాధికారులు పర్యవేక్షకులకు మరియు ఎమ్. ఎల్ హెచ్.పి లకు సిపిఆర్ పైన శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కే జయచంద్ర మోహన్ తో పాటు ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సత్య ప్రకాష్,ఎన్ సీ డి కోఆర్డినేటర్ విజయ్ కుమార్,అరవింద్ కుమార్,అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను నమ్మేస్థితిలో నగరవాసులు లేరు

- బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్
- మాగంటి సునీతకు మద్దతుగా రహమత్ నగర్ లో ఇంటింటి ప్రచారం చేసిన రవీందర్ యాదవ్ ,పార్టీ శ్రేణులు





నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్16:ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నగరవాసులు నమ్మే స్థితిలో లేరని బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మాగంటి సునీతకు మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన ప్రజలను పట్టించుకోవడం లేదనే భావన ప్రజల్లో ఉందని, ప్రచార సమయంలో ప్రజలే స్వచ్ఛందంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కారు గుర్తుకు ఓటు వేస్తామని చెప్పడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ఘోరంగా విఫలమైందో తెలుస్తుందని అన్నారు. ఉచిత బస్సు మినహా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సాధించలేదని, కేవలం ప్రచారాలకు విమర్శలకు ప్రాధాన్యతలను కాలయాపన చేస్తుందే తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్న పాపను పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలను పొందిన ప్రజలు మరో మారు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కారు గుర్తు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని, కేసీఆర్ నాయకత్వాన్ని బలంగా నమ్ముతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లేయర్ హై స్కూల్ సిర్గాపూర్ బృందము. పట్టణంలోని సాగర్ కాలనీ లోని వృద్ధాశ్రమంలో రోజుకు సరిపడా నిత్యవసర వస్తువులను మరియు పండ్లను విద్యార్థిని విద్యార్థులచే పంపిణీ






నిర్మల్, తేదీ, అక్టోబర్, 16, 2025 ( నమస్తే భరత్ ప్రతినిధి ) :ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లేయర్ హై స్కూల్ సిర్గాపూర్ బృందము మరియు యజమాన్యం నిర్మల్ పట్టణంలోని సాగర్ కాలనీ లోని వృద్ధాశ్రమంలో రోజుకు సరిపడా నిత్యవసర వస్తువులను మరియు పండ్లను విద్యార్థిని విద్యార్థులచే పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను కలిసిన ఫారెస్ట్ అధికారి



నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :ఇటీవల నారాయణపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వినీత్ ని గురువారం నాడు నారాయణపేట ఫారెస్ట్ అధికారి కే.ఏ.వి.యస్ ప్రసాద్ రెడ్డి (ఐఎఫ్ఎస్) ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి ఎస్పీకి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో అవగాహన శిక్షణా కార్యక్రమం



నమస్తే భరత్,16/10/2025/నారాయణపేట జిల్లా ధన్వాడ లోని : 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్ విద్యార్థులకు పై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.గుండెపోటు వచ్చినప్పుడు తక్షణ సహాయం అందించడానికి విధానం ఎలా చేయాలి, అలాగే దాని ప్రాముఖ్యత ఏంటో గురించిభరత్ కుమార్ విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో 108 నారాయణపేట జిల్లా మేనేజర్ సి.రాఘవేంద్ర గారు,జూనియర్ కాలేజి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు గారు అంజనేయుయిల్ గారు, స్కూల్ సిబ్బంది సభ్యులు, పైలట్లు ఆనంద్, రాజు మరియు %జుమీ% భీంరెడ్డి లక్ష్మీ నారాయణ, పాల్గొన్నారు.

## అక్రమంగా డీజిల్ తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు: ఎస్సై



నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కర్ణాటక రాష్ట్రం గుర్మీత్కల్ నుండి అర్ధరాత్రి అక్రమంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా నారాయణపేటకు బొలెరో వాహనంలో డీజిల్ తరలిస్తుండగా నారాయణపేట ఎర్రగుట్ట వద్ద వాహనాల తనిఖీల్లో బొలెరో వాహనంలో ప్లాస్టిక్ డ్రమ్ములో 1100 లీటర్ డీజిల్ ను నారాయణపేట పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా. డ్రైవర్ ఎండి ఖాజా హుస్సేన్ అబ్దుల్ నబీ సాబ్, కోటకొండ గ్రామం, ఓనర్ కే చిన్నప్ప దస్తప్ప అభంగాపూర్ గ్రామం, కర్ణాటక నుండి అభంగాపూర్ కి డీజిల్ తెచ్చి ఎక్కువ రేట్ కు అమ్ముతున్నామని తెలిపినందున అట్టి వ్యక్తులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## బోడ మీరబాయ్ భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

- స్నేహ యూత్ నూకల అభినవరెడ్డి
- మరిపెడ మండల కాంగ్రెస్ నాయకులు



నమస్తే భరత్:- మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ ఐదవ వార్డు లో బోడఅమృతండా కు చెందిన బోడ భాస్కర్ తల్లి బోడ మీరబాయ్ హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాగా వారి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి యువనాయకులు నూకల అభినవ్ రెడ్డి.మరిపెడ పట్టణ అధ్యక్షులు. షేక్ తాజుద్దీన్.మాజీ సర్పంచ్. పానుగోత్. లక్ష్మిపతి. పానుగోత్. రాంలాల్ మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష సీనియర్ నాయకులు షేక్ అఫజల్ గ బోడ రవి. ఎండి. సర్వర్. మండల యూత్ వైస్ ప్రేసిడెంట్ సురేష్ నాయక్ అనంతగిరి రవి.బోడ బాలాజీ. ఎస్.కె.అక్బర్. బోడ శంకర్ తేజవత్ నెహ్రు నాయక్. తదితరులు పాల్గొన్నారు

## కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థినికి ప్రథమ స్థానం



నమస్తే భారత్ :-తొర్రూరు :జాతీయస్థాయి కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బానోత్ నివేదిత ప్రథమ స్థానం సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం పాఠశాలలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావుతో కలిసి విద్యార్థినికి శాలువులతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాన్సన్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న రవీంద్ర భారతిలో నిర్వహించిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని నివేదిత బహుమతి సాధించిందన్నారు. ఈ బహుమతిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. నివేదితను ప్రోత్సహించి జాతీయ,రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు



నమస్తే భారత్ :-తొర్రూరు :తొర్రూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల 1989-90 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న తోటి మిత్రుడు శీలం రామదాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ బ్యాచ్ కు చెందిన పూర్వ మిత్రులు అందరూ కలిసి కుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రామదాసు పదవరోజు సందర్భంగా ఒక క్వింట బియ్యం, ఖర్చుల నిమిత్తం రూ.16 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ మిత్రులు కుర్ర శ్రీనివాస్,అప్పలశెట్టి నాగవాణి,అలువాల సోమయ్య,మారిపెల్లి రాజు,దివిటి రాజు,భోగ జితేందర్ కుమార్, రావుల యాదగిరి,మంగళపెల్లి ఆశయ్య,అడ్లూరి వెంకటాచారి,గట్టు శ్రీను.తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98

శుక్రవారం,
అక్టోబర్ 17, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## మీరాబాయి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన

- మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ.చైర్మన్ గుడిపూడి నవీన్ రావు
- మున్సిపాలిటీ బి ఆర్ ఎస్, నాయకులు



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహ బూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ, బోడ అమృనాయక్ తండ కు చెందిన, బిఆర్ఎస్ మండల నాయకులు,బోడ భాస్కర్ మాతృ మూర్తి.బోడ మీరాబాయి.రాత్రి 12:15 నిమిషాలకు.గుండెపోటుతో మృ తిచెం దారు అని తెలుసుకున్న ,మహ బూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ.చైర్మన్ గుడిపూడి నవీన్ రావు.వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట వార్డు మాజీ కౌన్సిలర్స్,మాజీ కో ఆప్షన్ సభ్యులు, మున్సిపాలిటీ బి ఆర్ ఎస్, నాయకులు, మండల బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**నమస్తే భారత్ :-తొర్రూరు :**లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో చేపట్టే పలు సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య కోరారు.గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార ధాన్యాలను పండించేందుకు నిత్యం పంట పొలాలలో శ్రమించే రైతులకు టీ షర్ట్ లు, టవల్స్ ఇచ్చి సన్మానించారు.పిఆర్సి లయన్ తమ్మెర విశ్వేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా హమాలి కార్మికులకు టవల్స్ అందించి,చింతలపల్లి రోడ్డులో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినం సందర్భంగా కుమ్మరి కుంట్ల పాఠశాలలో విద్యార్థులు గ్రౌండ్లో కూర్చోడానికి రెండు టార్పలిన్లను అందించి,వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్సి లయన్ దామర సరేష్, క్లబ్ సెక్రటరీ లయన్ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, ఫాస్ట్ సెక్రటరీ తిమ్మి రమేష్, ఓమ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మ మండల నూతన కమిటీ ఎన్నిక



**నమస్తే భారత్ :-తొర్రూరు :**ట్రస్మ తొర్రూరు మండల నూతన కమిటీని గురువారం జిల్లా ట్రస్మ అధ్యక్షులు జయప్రకాష్ అధ్యక్షతన రాష్ట్ర ఉపాధ్యక్షులు లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక వికాస్ పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూరు మండల నూతన అధ్యక్షులుగా రత్న స్కూల్ వేముల రమేష్,కార్యదర్శిగా పారమౌంటు స్కూల్ కరస్పాండెంట్ రుద్రోజు రవిశంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్, అభ్యాస్ హైస్కూల్ కరస్పాండెంట్ కె. నరేష్ రెడ్డి, నలంద స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్లు రి వెరిఫికేషన్ వెంటనే ఆపాలి: లక్ష్మణ్ కుమార్, సూరిబాబు




**నమస్తే భారత్, (పోడూరు) అక్టోబర్ 16 :** సదరం సర్టిఫికెట్ లో రివెరిఫికేషన్ తో దివ్యాంగులకు అనేక ఇబ్బందులు తలెత్తు తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం రి వెరిఫికేషన్ వెంటనే ఆపాలని, గతం మాదిరి యధాతంగానే కొనసాగించాలని పోడూరు దివ్యాంగుల సంఘం గుత్తుల లక్ష్మణ్ కుమార్ మల్లుల సూర్యనారాయణ (సూరిబాబు) డిమాండ్ చేశారు పోడూరులో గురువారం గుత్తుల లక్ష్మణ కుమార్ అధ్యక్షతన దివ్యాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం సభ్యులు గుత్తుల లక్ష్మణరావు, మల్లుల సూరిబాబు తదితరులు మాట్లాడుతూ దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలలో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఇతరత్రా అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కేత సుబ్బారావు, చెల్లబోయిన శ్రీను, దొంగ సుబ్రహ్మణ్యం, బిరుదు కోట కుమారి, ఆకుల శ్రీనివాసు, ముప్పిడి శ్రీనివాసరావు, ఈద నరేష్ బాబు, ఎం.సోమిరెడ్డి, కదలి వెంకట రామారావు, డి. ప్రసాద్ బాబు, అడబాల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

- అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) కార్యక్రమాలు ప్రారంభం
- పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ భాషలలో విద్యార్థులకు ఆన్లైన్ లో వ్యాసరచన పోటీల నిర్వహణ
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



**నిర్మల్ , తేదీ , అక్టోబర్ , 16, 2025( నమస్తే భరత్ ప్రతినిధి ) :**నిర్మల్ జిల్లా పోలీసు అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా పరిధిలో పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని,ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పత్రిక సోదరులు , ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

- ఇట్టి కార్యక్రమాలలో భాగంగా...

- అక్టోబరు 21 నుండి 25వ తేది వరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి అందులో పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, షి టీం, భరోసా, సైబర్ సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు, విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంది.

- వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. రాసిన వ్యాసాన్ని ఆన్లైన్ లో

https://forms.gle/jaWLdt2yhNrMpe3eA

ఈ గూగుల్ ఫామ్ లో అప్లోడ్ చేయాలి.
వ్యాసరచన అంశం (డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

- అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 24 అక్టోబర్ 2025 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో బహుమతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సంపాదించాలని అన్నారు.

పోలీసులకు వ్యాసరచన పోటీలు:

**కేటగిరి-1:**

- కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు.. "( పని చేయు ప్రదేశంలో లింగ వివక్ష)

**కేటగిరి-2 :**

- ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు (క్షేత్ర స్థాయి లో పోలీసింగ్ను బలోపేతం చేయడం) వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డుల ప్రధానం మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.

- షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు :

విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు, వీడియోలు ఈనెల తేది: 24-10-2025 లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐటి కోర్ ఆఫీస్ లో అందించాలి.
ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ తెలిపారు
ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద "పోలీస్ అమరవీరులను" స్మరిస్తూ ఉదయం 8:30 నిమిషాలకు పోలీస్ అధికారులు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలియజేశారు.

## ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించాలి సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్ :**ఉపాధి హామీ కూలీలకు, మే నెల నుంచి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే కూలీలకు వేతనాలు చెల్లించాలని, సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో క్షేత్రస్థాయిలో రహదారి పక్కన పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను, కలిసి మాట్లాడారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మే నెల నుంచి ఇప్పటివరకు కూలీ డబ్బులు విడుదల, చేయలేదని తక్షణమే కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతనాలు, చెల్లించాలని కోరారు. మండు వేసవిలో సైతం కూలీపనులు చేశారని తెలిపారు.రెక్కాడితే కానీ డొక్కాడని కూలీలకు ప్రభుత్వాలు నెలల తరబడి కూలీ ఇవ్వకుండా ఉంటే వారి జీవనం ఎలా,కొనసాగుతుందని,ప్రశ్నించారు.కేవలం బిజ్వార్ గ్రామ ఉపాధి హామీ కూలీలకు మాత్రమే పెండింగ్ లో లేవని జిల్లావ్యాప్తంగా ఉపాధి కూలీలకు వేతనాలు పెండింగ్ ఉండడంతో పస్తులు ఉంటూ పూట గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోజు కూలి రూ.250 నుంచి 300 వరకు మాత్రమే పడుతుందని,రోజు కూలి రూ.600 రావడంలేదని ఆయన,తెలిపారు.తక్షణమే ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.మీదిగేరి తాయప్ప,పూజారి నరసింహ,కేశవులు తోపాటు కూలీలు పాల్గొన్నారు.

# మీడియాపై రాజకీయ కక్షలు సరికాదు

- పత్రికా స్వేచ్ఛపై ఏపీ ప్రభుత్వ దాడిని నిరసిస్తూ జర్నలిస్టులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన



**నమస్తే భారత్ :-తొర్రూరు :**సమాజానికి మూల స్తంభమైన మీడియాపై రాజకీయ కక్షలు సరికాదని, ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నించినందుకు ఏపీ ప్రభుత్వ దాడులు హేయమైన చర్య అని ఐజేయు జాతీయ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడు ముద్దసాని వెంకటేశ్వర్లు అన్నారు.ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు మీడియాపై దాడులను నిరసిస్తూ జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట జాతీయ రహదారిపై నిరసన తెలిపారు.ప్లకార్డులు చేతబూని చంద్రబాబు ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సాక్షి పత్రికపై చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైనది కాదన్నారు. నిజాలు నిర్భయంగా రాసే, చూపించే మీడియా సంస్థలపై టెర్ర రైజ్ చేసే ధోరణులను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతిపక్షాలు, సమాచార మాధ్యమాలు గొంతుకను వినిపించే హక్కు లేకుండా చూడటం నియంత పాలనేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి పత్రిక ఎడిటర్ పై వరస కేసులు నమోదు చేయడం ఆక్షేపణియమన్నారు. పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులను కాలరాసేలా చంద్రబాబు ప్రభుత్వం దిగజారుడు కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే పత్రికలపై దాడులను ప్రజాస్వామికవాదులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు కొత్తూరు రమేష్, బీసీ సంఘ నాయకులు కొండా వెంకన్న, కొదునూరి సధాకర్, అవారి అంజన్న, అనపురం వెంకన్న, జర్నలిస్టులు మేరుగు రమేష్, జిలుకర రాజు, చీకటి వీరన్న, వేర్పుల మహేష్, చేను రామకృష్ణ, మడిపెద్ది కార్తీక్, ఓరుగంటి సైదులు, సర్వి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బందును జయప్రదం చేయాలి



**నమస్తే భారత్ :-తొర్రూరు :**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 18న నిర్వహించే బీసీ బంద్ ను జయప్రదం చేయాలని బీసీ సంఘాల జేఏసీ నాయకులు ముద్దసాని వెంకటేశ్వర్లు, సముద్రాల సోమయ్యలు కోరారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బీసీ సంఘాల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జనాభాలో అరవై శాతం ఉన్న బీసీలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా అత్యల్ప జనాభా ఉన్న వారు రాజ్యమేలుతున్నారని, దీనికి కారణం బీసీలలో ఐకమత్యం లేకపోవడమేనని వారు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 8 దశాబ్దాలు కావొస్తున్నా బీసీలను రాజకీయంగా, సామాజికంగా ఎదగనివ్వకుండా రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవడం సరికాదన్నారు. కోర్టు తీర్పులను అధిగమించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వేషన్లు లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని లేనిపక్షంలో బీసీ సంఘాలన్నీ పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాజకీయ రిజర్వేషన్లపై బీసీ కులాలంతా ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు చీకటి రమేష్ గౌడ్, బి. అల్లా బాబు, దొనికెన కుమారస్వామి, కొండా వెంకన్న, కొదునూరి సధాకర్, కోట వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి బిక్షం గౌడ్, పైండ్ల రాజేష్, గట్టు కమలాకర్, పెండెం రమేష్, మిట్ట కోల లక్ష్మణ్, కస్తూరి పులేందర్, జలగం స్వామి గౌడ్, పంజాల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజానికి యువత ఆదర్శంగా నిలవాలి: ఆచంట ఎమ్మెల్యే పితాని

- ముక్కే హారిక అందరికీ ఆదర్శం
- ముక్కే హారికను అభినందించిన ఆచంట ఎమ్మెల్యే పితాని



**నమస్తే భారత్, పోడూరు, అక్టోబర్ – 16 :** నేటి సమాజానికి యువత ఆదర్శంగా నిలవాలని, నేటి పౌరులు దేశ భవిష్యత్తుకు దిక్సూచి, ప్రపంచంలోనే భారతదేశం అత్యధిక యువతను కలిగిన దేశమని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం మినిమించిలిపాడులో నిర్వహించిన పల్లి పల్లెకు పితాని కార్యక్రమానికి హాజరైన ఆయన ముక్కే హారికను ప్రతిభ పట్ల ఆయన అభినందించారు.చిన్నయ సూరి బాలవ్యాకరణంలోని 465 సూత్రాలను ఏకకంఠంతో అప్పగించిన ఏకైక బాలికగా చి. ముక్కే హారిక ఉభయ తెలుగు రాష్ట్రాలలో గురుసహస్రావధాని డా. కడిమిళ్ల వర ప్రసాద్ గారి ఆధ్వర్యంలో పెనుగొండ ఎస్వీకేపీ కళాశాలలో తెలుగుపండితుల సభలో హారిక రికార్డు నెలకొల్పింది. ఈ నెలలోనే హారిక పేరాల పురస్కారం రూ.30,000 నగదు గెలుచుకొంది. ఏలూరు శ్రీశ్రీ కళావేదిక ప్రతిభా పురస్కారం కైవసం చేసుకుంది. ఈ బాలికతో పాటు మరొక 6 గురు సహ విద్యార్థులు కూడా సుమారుగా అదే స్థాయిలో నైపుణ్యం సాధించారు. వారికి కూడా ప్రత్యేక అభినందన జ్ఞాపికలు అందజేశారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు చల్లా అన్నపూర్ణేశ్వరరావు ప్రస్తుతం మినిమించిలిపాడు ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న ఆయనను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రశంసించారు.

# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు






**నిర్మల్, తేదీ, అక్టోబర్, 16, 2025 ( నమస్తే భరత్ ప్రతినిధి ) :**గురువారం సాయంత్రం నిర్మల్ పట్టణంలోనే కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై వివిధ శాఖల అధికారులతో కలిసి బ్యాంకర్లు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొద్ది రోజులుగా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న ఉపసంహరించుకొని నిధుల వివరాలను గుర్తించి, వారి సంబంధీకులకు, బ్యాంకు నియమాలు పాటిస్తూ, ఆ నగదును అందించాలని అన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు, వీధి వ్యాపారస్తులకు, విద్యార్థులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులకు వచ్చే ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, ఎస్బీఐ ఆర్ఎం రామచంద్ర రావు, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో వర్షాకాలం వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు

**నిర్మల్, తేదీ, అక్టోబర్, 16, 2025 ( నమస్తే భరత్ ప్రతినిధి ) :**గురువారం రాత్రి నిర్మల్ పట్టణంలోనే కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి వర్షాకాలం పట్టణంలో వరద నీరు నిల్వ ఉండకుండా చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భవిష్యత్తులో వరద నీరు నిల్వ ఉండకుండా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వర్షాకాలానికి మునుపే నాళాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారం, తొలిగించినట్లు తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీల మరమ్మత్తులు చేపడతామని అన్నారు. వరద నీటి నియంత్రణకు అవసరమైతే నూతన నిర్మాణాలు చేపడతామని అన్నారు. పట్టణంలో వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించామని, ఆయా ప్రాంతాలలో ఇకముందు వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.






ఈ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి, వరదనీరు చేరి, నిల్వ ఉండటం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు రోడ్లపై నిల్వనుండకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగ్గా నిర్వహించాలని తెలిపారు. వరద నీటి నిల్వ నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇరిగేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**నిర్మల్, తేదీ, అక్టోబర్ 16, 2025- ( నమస్తే భరత్ ప్రతినిధి ) :**నిర్మల్:- జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

- **ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ**






నిర్మాణ అనుమతులు లభించిన ఇండ్ల పనులు ఆలస్యం కాకుండా దశలవారీగా పూర్తి చేయాలని సూచించారు. మార్క్ అవుట్, బేస్‌మెంట్ తదితర దశల్లో పూర్తయిన ఇండ్ల వివరాలను వెంటనే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా ఇప్పటికే పూర్తి అయిన, కొనసాగుతున్న ఇండ్ల పనుల పురోగతిని సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులు వేగవంతం చేయాలని సూచించారు. తుది దశలో ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనచో మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయాలు కల్పించేలా చూడాలని అన్నారు. గ్రామ, మండల స్థాయి అధికారులు సమయానికి విధులకు హాజరు కావాలని, నిర్లక్ష్యం చూపినవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈజీఎస్ నిధుల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టిన చోట వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని పనులు తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో హౌసింగ్, విద్యా, పంచాయతీ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సబిత

**నమస్తే భారత్ :-తొర్రూరు :**పోషకాహారం తీసుకోవడం వల్లే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సబిత తెలిపారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని వెలికట్ట గ్రామపంచాయతీ ఆవరణలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యానం,గర్భిణులకు శ్రీమంతాలు చేపట్టారు. పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీఓ వై. పూర్ణచందర్,సిడిపిఓ కె.కమలాదేవి లతో కలిసి డీడబ్ల్యూవో సబిత మాట్లాడుతూ..తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా, పల్లి పట్టి, నువ్వుల లడ్డు, జొన్న లడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు,వేరుశనగ పల్లీల పొడి,






మునగాకు కారం పొడి,పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు.పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు, మహిళల ఆరోగ్యం పై శ్రద్ధ చూపించేందుకు ప్రభుత్వం పోషణ మాసాన్ని ప్రారంభించిందని తెలిపారు.సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణుల్లో రక్త హీనత, బలహీనంగా ఉండడం వల్ల పుట్టబోయే బిడ్డలు అనారోగ్యంగా ఉంటున్నారన్నారు. మరో వైపు పాలిచ్చే తల్లులు పోషకాలు తీసుకోకపోవడంతో చిన్నారులు అనేక వ్యాధుల.బారిన. పడుతున్నారన్నారు.ఈ సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం పోషణ మాసం పేరిట అవగాహన కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓలు జి. విజయలక్ష్మి, బి.సంకీర్తన,వెలికట్ట పల్లె దావఖాన వైద్యురాలు డాక్టర్ ఫాతిమా ఫరా, సూపర్వైజర్లు మల్లీశ్వరి, శ్రీదేవి, గౌసియా, సునీత, శోభ, నాగమణి, బిసి నడిగడ్డ అశోక్, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మమ్మల్ని వదిలేయండి అని రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకొని మొక్కాలా

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మమ్మల్ని వదిలేయండి అని రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకొని మొక్కాలా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మా అమ్మను ఇష్టమొచ్చినట్లు తిట్టేవాడు. ఢిల్లీలో ఖర్గేతో మీటింగ్‌లో మా అమ్మను రేవంత్ రెడ్డి తిడితే ఆరోజు మా అమ్మ ఎంతో ఏడ్చింది అని సుష్మిత తెలిపారు.రేవంత్ రెడ్డి తమ్ముళ్లు తెలంగాణలో మొత్తం భూములు కబ్జా చేస్తున్నారు. మంచిరేవులలో విల్లాలు కట్టుకున్న కొందరు వ్యక్తులు దారి కోసం ఎండోమెంట్ భూమిని అడిగారు.. అది ఇస్తే పక్కన ప్రైవేట్ ల్యాండ్ ఇస్తామని అన్నారు. ఈ ఫైల్ మీద కొండా సురేఖ సంతకం చేస్తే, జపాన్‌లో ఉన్న రేవంత్ రెడ్డి ఆ ఫైల్‌ను ఆపించాడు. ఎందుకంటే రేవంత్ రెడ్డి తమ్ముళ్లు ఆ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారు.. అందుకే మా అమ్మ సంతకం పెట్టిన ఫైల్‌ను రేవంత్ రెడ్డి ఆపేశాడని సుష్మిత పేర్కొన్నారు.ఆ ఇద్దరు మంత్రులు, సీఎం తప్పనిన్నటి నుంచి మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద హైడ్రామా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయినా కూడా ఇప్పటి వరకు కొండా సురేఖతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడలేదని తెలుస్తోంది. ఇక పలువురు మంత్రులు సురేఖకు సంఘీభావం తెలిపినట్లు సమాచారం. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మినహా మిగిలిన మంత్రుల సంఘీభావం తెలిపారని వార్తలు వినిపిస్తున్నాయి. క్యాబినెట్లో నిన్నటి హైడ్రామాపై చర్చిద్దామని కొండా సురేఖకు కొందరు మంత్రులు హామీ ఇచ్చారని సమాచారం.తాజాగా డిప్యూటీ సీఎంతో కొండా సురేఖ, సుష్మిత భేటీ.ఈ పరిణామాల నేపథ్యంలో ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి కొండా సురేఖ, ఆమె కూతురు సుష్మిత భేటీ అయ్యారు. నిన్న రాత్రి జరిగిన పరిణామాలన్నింటిని భట్టికి సురేఖ వివరించారు. కాసేపట్లో మీనాక్షి నటరాజన్‌ను కొండా సురేఖ కలవనున్నట్లు తెలుస్తోంది.




# ప్రజాస్వామ్యబద్ధంగా డీసీసీ అధ్యక్ష ఎన్నిక: కొండా మురళి



**వరంగల్,అక్టోబరు16:** ప్రజాస్వామ్యబద్ధంగా వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు. పట్నాయక్ రిపోర్టుతోనే డీసీసీ అధ్యక్షుడిని ఏఐసీసీ గుర్తిస్తుందని చెప్పుకొచ్చారు. కొండా దంపతులకు ఓరుగల్లు ప్రజలు అండగా ఉన్నారని ఉద్ఘాటించారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, డీసీసీ అధ్యక్ష ఎన్నికల పరిశీలకులు నవజ్యోతి పట్నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా మురళి మీడియాతో మాట్లాడారు.హైదరాబాద్‌లో తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగుతోండటంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి మంత్రి కొండా సురేఖ రాలేకపోయారని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పట్నాయక్‌కి కొండా సురేఖ ఏ పరిస్థితుల్లో ఈ సమావేశానికి రాలేక పోతున్నారనే విషయాన్ని వివరించారు. సంఘటన్ శ్రీజన్ అభియన్ ప్రత్యేక కార్యక్రమంతో రాహుల్ గాంధీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. పోరాటాల గడ్డ ఓరుగల్లు అని కొండా మురళి అభివర్ణించారు.కార్యకర్త అభిప్రాయం మేరకే డీసీసీ అధ్యక్ష ఎన్నిక: నవజ్యోతి పట్నాయ కృపాధారణ ఉన్న నాయకునికి డీసీసీ అధ్యక్ష పదవి దక్కుంతుందని డీసీసీ అధ్యక్ష ఎన్నికల పరిశీల కులు నవజ్యోతి పట్నాయక్ స్పష్టం చేశారు. సంఘటన్ శ్రీజన్ అభియన్ ప్రత్యేక కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. డీసీసీ అధ్యక్ష ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందని తెలిపారు నవజ్యోతి పట్నాయక్.క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం డీసీసీ అధ్యక్ష ఎన్నిక పూర్తి అవుతుందని వివరించారు. కార్యకర్తలే కాంగ్రెస్‌కి బలమని కొనియాడారు. కార్యకర్త అభిప్రాయం మేరకే డీసీసీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని తెలిపారు. తాను రిపోర్టు రాసి ఏఐసీసీకి అందిస్తానని.. అది తన బాధ్యత అని నొక్కిచెప్పారు. కాంగ్రెస్ నేతలు ఎవరి కైనా డీసీసీ కావాలని ఉంటే పేరు నమోదు చేసుకోవాలని నవజ్యోతి పట్నాయక్ సూచించారు

# నగరంలో రేవ్ పార్టీ భగ్నం చేసిన పోలీసులు



**రంగారెడ్డి:** మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో రేవ్ పార్టీ కలకలం రేపింది. లింగంపల్లి గ్రామంలోని ఓ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఫాం హౌస్‌పై పోలీసులు దాడి చేసి రేవ్‌పార్టీని భగ్నం చేశారు. రేవ్‌పార్టీలో 25 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2 లక్షల 40 వేల నగదు, 15 మొబైల్ ఫోన్లు, 11 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రేవ్ పార్టీలో పాల్గొన్న వారిని మంచాల పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.అయితే.. స్వాధీనం చేసుకున్న వాహనాలలో ఎమ్మెల్సీ వాహనం ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ స్టీకర్ ఉన్న వాహనాన్ని పోలీసులు కనపడకుండా దాచేస్తున్నారని వార్తలు పుట్టుకొస్తున్నాయి. అయితే వాహనంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్టిక్కర్లు, వాహనం లోపల కండువాలు కూడా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ స్టిక్కర్ కనిపించకుండా వైట్ పేపర్‌ను పోలీసులు అతికించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీలో పాల్గొన్న వారిని పోలీసులు తప్పించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో తరచూ రేవ్ పార్టీ ఉదంతాలు వెలుగులోకి వస్తోన్నాయి. తాజాగా మహేశ్వరం పరిధి గట్టుపల్లి శివారులోని కోర్పోలు చంద్రారెడ్డి రిసార్టులో మంగళవారం రాత్రి జరుగుతున్న రేవ్ పార్టీని ఎస్‌వోటీ బృందం, మహేశ్వరం పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. దీనిలో 72 మందిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. గాజుల రామారానికి చెందిన తిరుపతిరెడ్డి, రాక్ స్టార్ ఫెర్టిలైజర్స్ సైదారెడ్డి వివిధ ప్రాంతాలకు చెందిన డీలర్స్‌తో రేవ్ పార్టీ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# 18న బీసీ బంద్‌లో పాల్గొంటాం బీఆర్ఎస్ బీసీ నేతలు




**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ల సాధనకు మద్దతుగా ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టబోయే బీసీ బంద్‌లో పాల్గొంటామని బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో వీరు మీడియాతో మాట్లాడారు.తెలంగాణ భవన్ నుంచే వెళ్లి బీసీ బంద్‌లో పాల్గొంటాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామా చేయడానికి చూసింది. కానీ ఆ డ్రామా వర్కవుట్ కాలేదు. మేము అసెంబ్లీ లోనే చెప్పినం.. ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని. కుల గణన సరిగా జరగలేదు. కులగణన సర్వే పత్రంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం తప్పు అని వారు పేర్కొన్నారు.గవర్నర్ వద్దకు తీర్మానం వెళ్ళక ముందే ఢిల్లీలో ధర్నా చేశారు. మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ధర్నాకు రాలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి ఎంజాయ్ చేసి వచ్చారు. పార్టీల పరంగా ఎన్నికలకు వెళ్తామంటే తాము ఒప్పుకోమన్నారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకనే ఎన్నికలకు వెళ్లాలి. చట్ట పరంగా షెడ్యూల్ 9 ప్రకారం ఎన్నికలకు పోవాలి. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వారి వెంట పడుతూనే ఉంటాం. 17 నెలల నుంచి కాంగ్రెస్ నిద్ర పోయింది. చట్టమే లేనిది జడ్జిలు తీర్పు ఎలా ఇస్తారు. అందరూ ఈ నెల 18వ తేదీన న బంద్‌కు సహకరించాలి. ప్రతి బీసీ బిడ్డ బంద్‌లో పాల్గొనాలని తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై మడమ తిప్పేది లేదు'




**రామవరం, అక్టోబర్ 16 :** సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సింగరేణి మనుగడ కాపాడాలంటే కొత్త బొగ్గు బ్లాకులు రావాలని ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో పర్యటించి గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఏరియా జీఎం షాలెం రాజుతో సమావేశమైయ్యారు. ఏరియాలోని వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో విస్తృతంగా పర్యటించి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సింగరేణి కార్మిక సమస్యల పట్ల మడమ తిప్పకుండా పోరాడుతామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సొంతింటి పథకం అమలు చేయాలని, కార్మికులకు ఇన్‌కం ట్యాక్స్ రద్దు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు.స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న డిమాండ్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించుకున్నారని నేడు ప్రైవేటీకరణ వల్ల ఆ హక్కులు ఒక్కక్కోటిగా కోల్పోయే పరిస్థితి వస్తుందని, సింగరేణిలో ప్రైవేటీకరణ అయితే పర్మినెంట్ ఉద్యోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఏఐటీయూసీ నాయకులు శేషగిరి రావు, విఠల్ రావు, రాజ్ బహద్దూర్ గౌర్, యూనియన్ కొమురయ్య దశాబ్దాల కిందటే చేసిన పోరాటాల ఫలితంగా దీపావళి బోనస్, లాభాల వాటా, పెన్షన్ స్కీమ్ లు సాధించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ నిలుపుదల సరైంది కాదన్నారు .


# ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, లోకేశ్ మధ్య ఆసక్తికర సంభాషణ



**అమరావతి:** కర్నూలు విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ మధ్య ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్‌ను చూపించి పరిచయం చేస్తూ.. సీఎం చంద్రబాబు నవ్వారు. మంత్రి లోకేశ్‌ను చూసిన మోదీ ఆశ్చర్యంగా ఉందన్నారు. లోకేశ్ చాలా బరువు తగ్గి పోయావు అంటూ.. మోదీ చమత్కారంగా మాట్లాడారు. త్వరలో మీ నాన్నలా తయారవుతావ్ అన్న మాట అని, లోకేశ్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానిస్తూ.. నవ్వారు. ప్రధాని కామెంట్స్‌కు చంద్రబాబు, లోకేశ్ చిరునవ్వులు చిందించారు. అనంతరం లోకేశ్‌ను గుడ్ అంటూ.. భుజం తడుతూ ప్రధాని మోదీ ముందుకు సాగారు. కర్నూల్‌లోని ఓర్వకల్లు విమానాశ్రయానికి ప్రధాని నరేంద్ర మోదీ చేరుకున్నారు. ఆయనకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు స్వాగతం పలికారు. ఆ సమయంలో ఈ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఏపీ పర్యటనలో ఉన్న ప్రధాని ప్రస్తుతం.. శ్రీశైలం చేరుకున్నారు. అక్కడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని మోదీ దర్శించుకోనున్నారు. సుమారు 50 నిమిషాల పాటు భ్రమరాంబ మల్లికార్జున స్వామి సేవలో గడపనున్నారు. తర్వాత శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. సుమారు 40 నిమిషాల పాటు శివాజీ స్ఫూర్తి కేంద్రం ద్యాన మందిరంలో మోదీ గడుపుతారు. అనంతరం 1.30 గంటలకు శ్రీశైలం నుంచి బయలుదేరి కర్నూలు బహిరంగ సభకి బయలుదేరి వెళ్తారు.


## ప్రధాని మోదీ పర్యటన వైసీపీ ఫేక్ ప్రచారం



**కర్నూలు, అక్టోబరు16:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ (గురువారం) కర్నూలు జిల్లా లో పర్యటించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ పర్యటనను సైతం వైసీపీ నేతలు ఫేక్ ప్రచారానికి వాడుకుంటున్నారు. వైసీపీ ఫేక్ ప్రచారంపై కేంద్ర ప్రభుత్వ ఇంటెలిజెన్స్ ఆరా తీసింది. ప్రధానికి ఆహ్వానం పలికిన సందర్భాన్ని సైతం ఫేక్ ప్రచారానికి వాడుకుంటున్నారు వైసీపీ నేతలు. ఎలాంటి వినతి పత్రం ఇవ్వకుండానే మెడికల్ కాలేజీలు, వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చాలని వినతి పత్రం ఇచ్చినట్లు, ప్రధానిని కోరినట్లు అసత్య ప్రచారానికి దిగారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏనాడూ ప్రధాని మోదీ పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ప్రతిపక్ష పార్టీని ఆహ్వానించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం వైసీపీ ప్రజా ప్రతినిధులకు సైతం ఆహ్వానం పలికింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లోనూ పార్టీలకి అతీతంగా ప్రోటోకాల్ పాటించి ప్రజాప్రతినిధులని గౌరవించింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన గౌరవాన్ని కూడా నిలబెట్టుకోలేదు వైసీపీ ప్రజా ప్రతినిధులు. ప్రధాని కార్యక్రమాన్ని సైతం తమ ఫేక్ ప్రచారానికి వాడుకున్నారు వైసీపీ ప్రజా ప్రతినిధులు.

## భవానీ దీక్ష విరమణల షెడ్యూల్ ప్రకటించిన ఇంద్రకీలాద్రి దేవస్థానం



**విజయవాడ, అక్టోబరు16):** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లే శ్వరస్వామి వార్ల దేవస్థానం2026 నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ (గురువారం) ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మీ పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు వివరించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. నవంబర్ 1వ తేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వ తేదీ నుంచి దుర్గమ్మ అర్ధమండల దీక్షా ధారణలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ 4న కలశజ్యోతి ఉత్సవం, డిసెంబర్11 నుంచి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణలు ఉంటాయని వివరించారు. ఐదురోజుల పాటు భవానీ దీక్షా విరమణలు జరుగనున్నాయని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, భవానీ దీక్ష విరమణలు ముగింపు ఉంటుందని తెలిపారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా డిసెంబరు 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దేవస్థానంలో జరిగే అన్ని ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.

## అమరావతిలో నిరుద్యోగులకు ఉపాధి




**అమరావతి:** నగరాన్ని 'గ్రీన్ రాజధాని'గా అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే. పూర్తి స్థాయి పునరుత్పాదక శక్తితో నడిచే ప్రపంచంలోని మొట్టమొదటి రాజధాని ఇదేనని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ఈ గ్రీన్ విజన్‌లో భాగంగా పునరుత్పాదక ఇంధనాల వాడకంతో పాటు.. రోడ్లు, ఉద్యానవనాలు, బఫర్ జోన్‌ల వెంట విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టనున్నట్లు మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచారు. గ్రీన్ స్పేస్‌లు, స్థిరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక లు రూపొందించారు. ప్రస్తుతం ఆ ప్లాన్ అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. అమరావతికి హరిత హారం వేయడం కోసం.. మొక్కలు పెంచేందుకు వీలుగా ఉద్ధండరాయునిపాలెంలో సీఆర్డీఏ సెంట్రల్ నర్సరీ నిర్మిస్తున్నారు. నర్సరీతో పాటు రైతు శిక్షణ కేంద్రం కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ శిక్షణ కేంద్రంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నగరంలో పచ్చదనం పెంచడం కోసం. ఉద్ధండరా యునిపాలెంలో రూ.75 లక్షలతో సీఆర్డీఏ ఉద్యాన నర్సరీని ఏర్పాటు చేస్తోంది. నర్సరీతో పాటు రైతు శిక్షణ కేంద్రం కోసం 25 ఎకరాలు కేటాయించారు. కరకట్ట దిగువన ఈ ప్రదేశం ఉంది. ఇందులో 5 ఎకరాల స్థలాన్ని.. రాజధాని ప్రాంత నిరుద్యోగులు, రైతు కూలీలకు శిక్షణ ఇచ్చేందుకు కేటాయించారు. మిగతా 20 ఎకరాల్లో రాజధాని ప్రాంత వాతావరణం, నేలలకు తగిన మొక్కలను పెంచనున్నారు. నగరంలో పచ్చదనం పెంపునకు ఈ నర్సరీ మొక్కలను ఉపయోగించనున్నారు. రహదారుల పక్కన, డివైడర్ల మధ్యలో, ఉద్యానాలు, ఎల్పీఎస్ లేఔట్లలో ఈ నర్సరీ మొక్కలనే వాడనున్నారు.

# విదేశీ పర్యటనకు సీఎం చంద్రబాబు




**అమరావతి, అక్టోబర్ 16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన ఖారారు అయింది. నవంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు సీఎం చంద్రబాబు నాయుడు బ్రిటన్ రాజధాని లండన్‌లో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా ఆయన ఈ పర్యటన చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా లండన్‌లోని పలువురు పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను వారికి ఆయన సోదాహరణగా వివరించనున్నారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నం వేదికగా భాగస్వామ్య సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు హాజరు కావాలని ఆ పారిశ్రామిక వేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించనున్నారు. సీఎం చంద్రబాబు, సీనియర్ ఐఏఎస్ అధికారి కార్తికేయ మిశ్రాతోపాటు పలువురు అధికారుల బృందం లండన్ బయలుదేరి వెళ్లనుంది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 22 నుంచి.

మరోవైపు అక్టోబర్ 22 నుంచి 24వ తేదీ వరకు సీఎం చంద్రబాబు నాయుడు దుబాయ్, అబుదాబి, యూఏఈలలో పర్యటించనున్నారు. విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు విదేశీ పెట్టుబడుదారులను ఆహ్వానించేందుకు ఆయా దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రియల్ ఎస్టేట్స్, భవన నిర్మాణం, లాజిస్టిక్స్‌తోపాటు రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్స్ రంగాల్లో పెట్టుబడుదారులను ఆయన ఆహ్వానం పలకనున్నారు. ఈ విదేశీ పర్యటనకు సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డిలతోపాటు వివిధ శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. ఇప్పటికే పలు విదేశీ పర్యటనలు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజధాని అమరావతి తోపాటు.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి కోసం సర్కార్ కీలకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా సీఎం చంద్రబాబు విదేశాల్లో పర్యటిస్తూ.. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే సింగపూర్, దావోస్‌లో సైతం ఆయన నగరంలో. విశాఖపట్నం వేదికగా నవంబర్‌లో రెండు రోజుల పాటు భాగస్వామ్య సదస్సు జరగనుంది. భారీ ఎత్తున నిర్వహించే ఈ సదస్సుకు వివిధ దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది. మరోవైపు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణపాటు పలువురు ఉన్నతాధికారులు సైతం దక్షిణ కొరియాలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా ఆ దేశ ప్రభుత్వాధికారులతోపాటు పారిశ్రామికవేత్తలతో ఈ బృందం వరుస భేటీలు నిర్వహించింది. ఆ దేశ ప్రతినిధి బృందాన్ని సైతం ఈ సదస్సుకు మంత్రి నారాయణ ఆహ్వానించిన విషయం విదితమే.

# ఏపీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శ్రీశైలం ఆలయాన్ని సందర్శించారు



ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నారు. ఆలయ విశేషాలను సీఎం చంద్రబాబు పీఎంకు వివరించారు. ఈ ముగ్గురు నేతలకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఏపీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శ్రీశైలం ఆలయాన్ని సందర్శించారు. ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉండగా.. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఎం మోదీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా పీఎం మోదీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం, భ్రమరాంబ దేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. ప్రధాని మోదీ ఈ క్షేత్రాన్ని దర్శించుకున్న ఐదవ ప్రధానిగా నిలిచారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం, భ్రమరాంబ దేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. ప్రధాని మోదీ ఈ క్షేత్రాన్ని దర్శించుకున్న ఐదవ ప్రధానిగా నిలిచారు. ప్రధాని మోదీ ఆలయం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆలయ విశేషాలను సీఎం చంద్రబాబు ప్రధానికి వివరించారు. ఈ ముగ్గురు నేతల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రధాని మోదీ ఆలయం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆలయ విశేషాలను సీఎం చంద్రబాబు ప్రధానికి వివరించారు. ఈ ముగ్గురు నేతల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆలయంలో పూజల అనంతరం ప్రధాని మోదీ శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 1677లో శ్రీశైలాన్ని సందర్శించిన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ స్మారక సముదాయాన్ని ఆయన పరిశీలించారు. ఈ ధ్యాన మందిరంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ధ్యానముద్రలో ఉన్న విగ్రహంతో పాటు నాలుగు దిక్కులలో ప్రతాప్‌గఢ్, రాజ్‌గఢ్, రాయ్‌గఢ్, శివనేరి వంటి ముఖ్యమైన కోటల నమూనాలు ఉన్నాయి. ప్రధాని మోదీ అక్కడ ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి నమస్కరించి, దర్బార్ గోడలపై ఉన్న ఆయన జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా వీక్షించారు.

# మన నమో అంటే విక్టరీ ఏది చేపట్టినా విజయమే



**కర్నూలు, అక్టోబర్ 16:** భారత్‌ను తిరుగులేని శక్తిగా ప్రధాని మోదీ మారుస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు. నన్నూరులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్' బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ.. బ్రిటీష్ వారిని గడగడలాడించిన ఉయ్యాలవాడ పుట్టిన నేల అని.. కర్నూలు ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు అని చెప్పుకొచ్చారు. మన నమో అంటే విక్టరీ.. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే అని అన్నారు. గుజరాత్ సీఎంగా. దేశ ప్రధానిగా 25 ఏళ్లు పూర్తి చేస్తున్నారని తెలిపారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీది అంటూ మంత్రి కొనియాడారు. మోదీ కొట్టిన దెబ్బకు పాక్ దిమ్మ తిరిగిందన్నారు. ట్రాంప్ టారిఫ్స్‌తో పలు దేశాలు వణికినా మోదీ బెదరలేదని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు సూపర్ సేవింగ్ అయ్యిందన్నారు. పేద ప్రజల చిరునవ్వే మోదీకి పండుగన్నారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీదే అని వెల్లడించారు. జీఎస్టీ తగ్గింపుతో రూ.8వేల కోట్ల ఆదాయం కోల్పోతామని చెప్పినా.. పేదలకు మంచి జరుగుతుందని సీఎం అన్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ కేంద్రంలో, రాష్ట్రంలో ఉందన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులు, రైల్వే, హైవే ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని చెప్పారు. భారత్ 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి కారణం ప్రధాని మోదీనే అని అంటూ ప్రధానిపై మంత్రి లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు. కాగా.. జిల్లాలో ప్రధాన ప్రధాన మంత్రి నరేంద్ర పర్యటన కొనసాగుతోంది. శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శనం అనంతరం నన్నూరులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్' బహిరంగసభలో పాల్గొన్నారు ప్రధాని. ఈ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి శివుడి జ్ఞాపికను బహుకరించారు సీఎం. ఆపై మోదీని సీఎం, డిప్యూటీ సీఎం శాలువతో సత్కరించారు. అలాగే ప్రధానికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ ఆంజనేయస్వామి జ్ఞాపిక అందజేశారు. మరి కాసేపట్లో రూ.13,430 కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నారు. రూ.9,449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే రూ.2,279 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు.

# మిథున్ రెడ్డి యూఎస్ టూర్ అనుమతిపై తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు



**అమరావతి, అక్టోబర్ 16:** మద్యం కేసులో నిందితుడు, వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతించాలని దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌పై తీర్పును శుక్రవారం వెలువరిస్తామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డి ఇటీవల బెయిల్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన సంగతి తెలిసిందే అక్టోబర్ 26వ తేదీన అమెరికా వెళ్ళే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో మిథున్ రెడ్డి పేరు ఉన్న విషయం విదితమే. అయితే అక్టోబర్ 20వ తేదీన న్యూయార్క్ వెళ్లేందుకు తనను అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కేసులో అరెస్టయిన సందర్భంగా ఆయన పాస్ పోస్టును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తనకు పాస్ పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని కోరుతూ.. ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మిథున్ రెడ్డికి పాస్‌పోర్ట్ అందజేయాలంటూ సిట్ అధికారులను కోర్టు ఆదేశించింది. అలాగే తనపై ఉన్న లుక్ ఔట్ సర్క్యులర్ రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మిథున్ రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. ఐక్యరాజ్య సమితికి వెళ్లే భారత పార్లమెంట్ సభ్యుల బృందంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి చోటు దక్కింది. బీజేపీ ఎంపీ పురందేశ్వరి నాయకత్వంలో ఈ ప్రతినిధి బృందం అక్టోబర్ 27 నుంచి జరగనున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్‌కు హాజరుకానుంది. ఈ నేపథ్యంలో తనకు పాస్ట్ పోర్టు అందజేయాలంటూ ఎంపీ మిథున్ రెడ్డి.. ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఈ సమావేశాలు సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. కానీ ఈ పార్లమెంటరీ బృందం అక్టోబర్27 నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటుంది. అందుకోసం ముందుగానే ఈ బృందం అమెరికా వెళ్తోంది. 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దీంతో వైఎస్ జగన్.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే అప్పటి వరకు ఉన్న మద్యం బ్రాండ్లను పక్కన పెట్టి కొత్త మద్యం బ్రాండ్లను మార్కెట్లో విడుదల చేశారు. ఇక ఈ మద్యం లావాదేవీలు ఎక్కడ ఆన్ లైన్‌లో జరగ లేదు. అదీకాక ఈ మద్యం బ్రాండ్లు తాగి వందలాది మంది మరణిం చారు. వేలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఇక 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ఈ మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో రూ. 3, 500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు సిట్ నిర్ధారించింది. ఈ మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉన్న పలువురు ప్రముఖులను సైతం సిట్ అరెస్ట్ చేసింది. ఆ జాబితాలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి సైతం ఉన్నారు.

# హైటెక్ సిటీతో హైదరాబాద్ గూగుల్‌తో విశాఖ అభివృద్ధి

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- గూగుల్ సంస్థ విశాఖకు రాకపై హర్షం



**అనంతపురం:** హైటెక్ సిటీతో నాడు హైదరాబాద్. గూగుల్‌తో నేడు విశాఖ అభివృద్ధి చెందుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతపేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికతకు ఇదొక నిదర్శనమన్నారు. గురువారం ఎమ్మెల్యే పరిటాల సునీత తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చి హైటెక్ సిటీగా రూపకల్పన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం వైజాగ్‌కు గూగుల్ సంస్థను తీసుకొచ్చి మరోసారి తన ముందుచూపు, దార్శనికతను చాటుకున్నారన్నారు. ప్రతిష్టాత్మక సంస్థ గూగుల్ విశాఖలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ సంస్థ విశాఖలో ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రానున్న ఐదేళ్లలో 1.33 లక్షల కోట్ల పెట్టుబడు లను పెట్టనుందన్నారు. తద్వారా అమెరికా తరువాత ప్రపంచంలోనే ఆ సంస్థ నిర్మించే అతిపెద్ద ఏఐ హబ్‌గా విశాఖపట్నం యూనిట్ నిలుస్తుందన్నారు. 2 లక్షల మందికి ఉపాధి కల్పించే 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి అభినందనీయమన్నారు. ప్రతి కుటుంబానికి కృత్రిమ మేధ ఫలాలను చేరువ చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రం సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుందన్నారు. భావితరాల కోసం వీరు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆశాభావం వ్యక్తం చేశారు.

# అప్పుడే మనం ఓడిపోయినట్లు విరాట్ కోహ్లీ ఆసక్తికర ట్వీట్

ఆస్ట్రేలియాతో వన్డే సిరీసు ముందు భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆసక్తికర పోస్టు పెట్టారు. 'పోరాటం ఆపాలని ఎప్పుడైతే నిర్ణయించుకుంటామో. అప్పుడే మనం ఓడిపోయినట్లు' అంటూ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇప్పటికే టెస్టులు, టీ20ల నుండి రిటైర్ అయిన ఈ స్టార్ 2027 వన్డే ప్రపంచకప్ వరకూ కొనసాగుతారా..? లేక మధ్యలోనే రిటైర్ అవుతారా? అన్న చర్చ నడుస్తోంది. అక్టోబర్ 19న పెర్త్‌లో ఆస్ట్రేలియాతో జరిగే తొలి వన్డే మ్యాచ్‌లో కోహ్లీ ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ పోస్టు పెట్టడం ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా.. భారత్-ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 19న పెర్త్‌లో జరుగనున్నది. భారత జట్టు ఈ నెల 15న రెండు బ్యాచ్‌లుగా ఆస్ట్రేలియాకు బయలుదేరి వెళ్తుంది. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రాకరం.. మొదటి బృందంలో ఆటగాళ్లు ఉదయం విమానంలో బయలుదేరి వెళ్లారు. రెండో బృందం



సాయంత్రం వెళ్తుంది. బిజినెస్ క్లాస్ టికెట్ల లభ్యత, ప్రయాణ ఏర్పాట్లపై ఆధారపడి ఉంటుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చాలా రోజుల తర్వాత కోహ్లీ భారత జట్టు తరఫున మైదానంలోకి బరిలోకి దిగుతుండడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 'వెల్‌కమ్ బ్యాక్ కింగ్' అంటూ హ్యాష్‌ట్యాగ్‌మీడియాలో ట్రెండ్ అయ్యింది.

# దీపావళికి ముందే భగ్గుమంటున్న వెండి ధర



పండుగ సీజన్ వచ్చేసింది. ఒక వైపు బంగారం, వెండి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. వెండి ధరలు పెరగడం వల్ల సామాన్యుల కళ్లలో ఆనందం కనుమరుగైపోతుంది. మంగళవారం స్పాట్ మార్కెట్‌లో వెండి పని ధర కిలోగ్రాముకు రూ. 1 లక్ష 90 వేలకు చేరుకుంది. అయతే వెండితో తయారు చేసిన వస్తువుల మరింత పెరిగిపోయాయి. ముందే వెండి భారీగా పెరుగుతుండటం, అందులో వెండి వస్తువుల తయారీ ఖర్చులు పెరగడంతో మరింత భారం ఏర్పడుతోంది.వెండి ఎందుకు నిరంతరం ఖరీదైనదిగా మారుతోంది? ప్రపంచవ్యాప్తంగా వెండికి డిమాండ్ వేగంగా పెరగడంతో ఈ రోజుల్లో వెండి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ వస్తువులు, సౌర ఫలకాల తయారీలో వెండిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధరలు పెరగడానికి ఇదే కారణం. భారతదేశంలో కూడా దీని ప్రభావం కనిపిస్తోంది. భారతదేశంలో వెండి ధరలు ఇప్పుడు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మొత్తం డిమాండ్‌లో పరిశ్రమ వాటా దాదాపు 60 నుండి 70 శాతం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారువిధానం భారతదేశంలో డిమాండ్ పెరగడం, సరఫరా తగ్గడం వల్ల వెండి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. పర్పుల్ జ్యువెల్స్‌కు చెందిన నితేష్ జైన్ ప్రకారం, "ప్రస్తుతం మార్కెట్లో వెండికి గణనీయమైన కొరత ఉంది. ఇది దీపావళి వల్ల మాత్రమే కాదు. కేంద్ర బ్యాంకులు, ప్రభుత్వాలు కూడా కొనుగోళ్లు చేస్తున్నాయి. అంతేకాకుండా భవిష్యత్ ధరలను దృష్టిలో ఉంచుకుని పరిశ్రమలు ముందుగానే బుకింగ్ చేసుకుంటున్నాయి. అందుకే వెండి పెరుగుతోంది. ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది."అని అన్నారు.భారతదేశంలో వెండి ధర ఎంత పెరుగుతుంది?ప్రస్తుతం భారతదేశంలో చెన్నైలో వెండి అత్యంత ఖరీదైనది. ధర కిలోకు రూ.2.07 లక్షలకు చేరుకుంది. ఇంతలో ఢిల్లీతో సహా ఇతర ప్రధాన మార్కెట్లలో, వెండి కిలోకు దాదాపు ?1.90 లక్షలకు అమ్ముడవుతోంది. నితేష్ అంచనా వేసినట్లుగా వెండి ధరలు 23% పెరిగితే చెన్నైలో అది కిలోకు రూ.2.54 లక్షలకు చేరుకుంటుందన్నారు. ఇక రానున్న రోజుల్లో వెండి ధర రూ.2.74 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.

# వెనక్కి వచ్చేసిన స్టార్ ఆల్‌రౌండర్ శివం దూబేకు ఏమైంది

టీమిండియా ఆల్‌రౌండర్ శివం దూబే తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా టూరుకు రెండు వారాల ముందు అతనికి వెన్ను నొప్పి వచ్చినట్లు ఓ మీడియా కథనం ద్వారా తెలిసింది. అక్టోబర్ 29 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్‌కు భారత జట్టులో శివం దూబే ఉన్నాడు. వాస్తవానికి శివం దూబే ముంబై జట్టు తరఫున రంజీలో ఆడాల్సి ఉన్నది. జమ్మూకశ్మీర్‌తో జరిగే రంజీ మ్యాచ్‌లో ఆడేందుకు కొన్ని రోజుల క్రితం దూబే జమ్మూకు వెళ్లాడు. కానీ అక్కడ ఉన్న కోల్డ్ తెలుస్తోంది. ప్రాక్టీస్ సమయంలో అతని వెన్ను పట్టేసినట్లు రిపోర్టు ద్వారా తెలుస్తోంది. గాయం తీవ్రం కాకముందే ముంబై జట్టు జాగ్రత్త పడింది. దీంతో అతను మంగళవారం తిరిగి ముంబై చేరుకున్నాడు. మెడికల్ టీమ్ ఇచ్చిన సలహా మేరకు దూబే రెస్టు తీసుకోనున్నాడు. ఆసీస్ టూరుకు ప్రకటించిన 16 మంది



సభ్యుల టీ20 బృందంలో శివం దూబే ఉన్నాడు. అయితే ఆ భారీ టూరుకు ముందే దూబేకు గాయం కావడం కొంత ఆందోళనకరంగా కనిపిస్తున్నది. కానీ ఆ సిరీస్ ప్రారంభం కావడానికి ముందే దూబే మళ్లీ ఫిట్ అవుతాడని ఓ మీడియా తన కథనంలో తెలిపింది. ఈ వారం చివరలోగా శివం దూబే ఫిట్ అయ్యే ఉన్నట్లు ముంబై టీమ్ నిపుణులు చెబుతున్నారు

# లక్షలాది మంది ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలు ఖాళీ





పాక్షిక ఉపసంహరణలను సులభతరం చేస్తామని %జ్రూఖీూ ?%?హామీ ఇచ్చినన విషయం తెలిసిందే. అయితే పీఎఫ్ డబ్బులను వందశాతం ఉపసంహరించుకునేందుకు అవకాశం ఇవ్వనున్న నేపథ్యంలో చాలా మంది ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలో డబ్బులు లేకుండా ఖాళీగా ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏ ఉద్యోగి అయినా ఆందోళన చెందాల్సిన గణాంకాలను విడుదల చేసింది. ఈ గణాంకాల ప్రకారం, దాదాపు 50% మంది ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సమయంలో వారి ఖాతాల్లో రూ.20,000 కంటే తక్కువ డబ్బు కలిగి ఉన్నారు. దాదాపు 75% మంది ఉద్యోగుల %ూఫీ% ఖాతా బ్యాలెన్స్ రూ.50,000 కంటే తక్కువ. ఇంతలో 87% మంది సభ్యులు పదవీ విరమణకు చేరుకున్నప్పటికీ రూ.1 లక్ష కంటే తక్కువ డబ్బును కలిగి ఉన్నారు. ఈ పరిస్థితి చాలా మంది తమ వృద్ధాప్యానికి తగినంత పొదుపు చేయడం లేదని నిరూపిస్తుందని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. చిన్న అవసరాల కోసం తరచుగా డబ్బును ఉపసంహరించుకునే అలవాటు వారి పదవీ విరమణ నిధులను క్షీణింపజేస్తోంది. ఈ తీవ్రమైన సమస్యను పరిష్కరించడానికి ఇప్పుడు నియమాలను మార్చారు.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యోగులలో పొదుపును ప్రోత్సహించడానికి, పదవీ విరమణ నిధులను బలోపేతం చేయడానికి అనేక ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. అకాల ఉపసంహరణకు సంబంధించిన నియమాలు అత్యంత ముఖ్యమైన మార్పు.ఇప్పుడు ప్రతి పీఎఫ్ ఖాతాలో కనీసం 25% బ్యాలెన్స్ ఉండాలి. దీని అర్థం మీరు మీ ఖాతాను పూర్తిగా ఖాళీ చేయలేరు. పూర్తి ఉపసంహరణ కోసం చాలా కాలం వేచి ఉండాల్సి ఉంటుంది. మీరు ఉద్యోగం నుండి నిష్క్రమించిన తర్వాత మీ ఉపసంహరించుకోవాలనుకుంటే ఇప్పుడు మీరు 2 నెలలు కాకుండా 12 నెలలు వేచి ఉండాలి.పెన్షన్ ఉపసంహరణలు మరింత కష్టతరం చేశాయి:పెన్షన్ ఫండ్ ఉపసంహ ణల కోసం వేచి ఉండే కాలాన్ని రెండు నెలల నుండి 36 నెలలు లేదా మూడు సంవత్సరాలకు పెంచారు. 75% పెన్షన్ స్కీమ్ సభ్యులు తమ నిధులనింటినీ వెంటనే ఉపసంహరించుకుంటారు. వారి వృద్ధాప్యం అసురక్షితంగా మారుతుంది.

# 16,400 కోట్ల సామ్రాజ్యం కూలింది ఐపీఎల్ బ్రాండ్ విలువ పతనం

: ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్ అన్న విషయం తెలిసిందే. బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డుగా ఎదగడానికి ఈ లీగ్ ప్రధాన కారణం. 2008లో ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఐపీఎల్ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ వస్తోంది. అయితే, ప్రతి సంవత్సరం కొత్త శిఖరాలను తాకుతున్న ఈ టీ20 లీగ్ ఖ్యాతికి తాజాగా వచ్చిన ఒక నివేదికతో పెద్ద దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. గత ఏడాది కంటే ఐపీఎల్ బ్రాండ్ విలువ గణనీయంగా తగ్గింది.ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్‌గా ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ బ్రాండ్ విలువలో ఈ ఏడాది భారీగా క్షీణత నమోదైంది. గత సంవత్సరం కంటే ఈసారి ఏకంగా 8 శాతం మేర బ్రాండ్ విలువ తగ్గింది. గత సంవత్సరం ఐపీఎల్ బ్రాండ్ విలువ రూ.82,700 కోట్లుగా ఉండగా, తాజాగా విడుదలైన నివేదిక ప్రకారం అది రూ.76,100 కోట్లకు పడిపోయింది. వార్షిక మూల్యాంకన నివేదికను విడుదల చేసే డీడీ అండ్ అడ్వైజరీ ప్రకారం.. ఐపీఎల్ విలువ తగ్గడం ఇది వరుసగా రెండో సంవత్సరం. 2023లో దీని విలువ రూ. 92,500 కోట్లుగా ఉండేది.ఐపీఎల్‌కు ఇంత పెద్ద ఎదురుదెబ్బ తగలడానికి రెండు ముఖ్య కారణాలు ఉన్నాయని బియాండ్ 22 యార్డ్స్ నివేదిక వెల్లడించింది.బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీల విలీనం: 2024లో ప్రముఖ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలు డిస్నీ స్టార్, వయాకామ్ 18 విలీనం కావడంతో




మీడియా హక్కుల కోసం పోటీ తగ్గింది. దీంతో ఐపీఎల్ బ్రాడ్‌కాస్టింగ్ విలువపై ప్రభావం పడింది.రియల్ మనీ గేమింగ్ యాప్స్‌పై నిషేధం: భారత ప్రభుత్వం ఈ ఏడాది రియల్ మనీ గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించింది. ఐపీఎల్‌కు స్పాన్సర్లుగా ఉన్న అనేక కంపెనీలు ఈ రంగానికి చెందినవే కావడంతో లీగ్ వ్యవస్థకు రూ. 16,400 కోట్ల దెబ్బఈ రెండు ప్రధాన కారణాల వల్ల ఐపీఎల్ ఎకోసిస్టమ్ విలువ భారీగా పడిపోయింది. 2023లో రూ. 92,500 కోట్లుగా ఉన్న లీగ్ విలువ, ప్రస్తుతం రూ. 76,100 కోట్లకు చేరుకోవడంతో.. ఐపీఎల్ వ్యవస్థ దాదాపు రూ. 16,400 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత్‌లో క్రికెట్ అభిమానులకు ఐపీఎల్ ఒక పండుగలాంటిది. రెండు నెలల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో దేశం కోసం ఆడే ఆటగాళ్లు ఒకరితో ఒకరు తలపడటం ప్రత్యేకమైన ఉత్సాహాన్ని ఇస్తుంది. ఈ లీగ్ విలువ పతనం భారత క్రికెట్‌కు కాస్త ఆందోళన కలిగించే అంశమే. .


# దీపావళి షాపింగ్.. క్రెడిట్, డెబిట్ కార్డులలో దేంతో షాపింగ్ చేస్తే ఎక్కువ డబ్బు సేవ్ అవుతుంది

దీపావళి దగ్గరికి వస్తుందంటే.. షాపింగ్ టైమ్ నడుస్తున్నట్లే. కొత్త బట్టలు, బంగారు ఆభరణాలు, ఇంట్లో వస్తువులు కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. ఈ పండగ సీజన్లో అమ్మకందారులు.. వివిధ ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డులుపై మంచి మంచి డిస్కౌంట్లు ఇస్తుంటారు. దీపావళి దగ్గరికి వస్తుందంటే.. షాపింగ్ టైమ్ నడుస్తున్నట్లే. కొత్త బట్టలు, బంగారు ఆభరణాలు, ఇంట్లో వస్తువులు కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. ఈ పండగ సీజన్లో అమ్మకందారులు.. వివిధ ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డులుపై మంచి మంచి డిస్కౌంట్లు ఇస్తుంటారు.దీంతో చాలా మంది క్రెడిట్ కార్డులు వాడి షాపింగ్ చేస్తుంటారు. అలాగే మరికొంత మంది డెబిట్ కార్డులు, యూపీఐలతో షాపింగ్ చేస్తారు. మరి ఈ దీపావళికి క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, యూపీఐ దేనితో షాపింగ్ చేస్తే లాభం అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..దీంతో చాలా మంది క్రెడిట్ కార్డులు వాడి షాపింగ్ చేస్తుంటారు. అలాగే మరికొంత మంది డెబిట్ కార్డులు, యూపీఐలతో షాపింగ్ చేస్తారు. మరి ఈ దీపావళికి క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, యూపీఐ దేనితో షాపింగ్ చేస్తే లాభం అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.డెబిట్ కార్డులు.. డెబిట్ కార్డులు మీ బ్యాంక్ ఖాతా నుండి నేరుగా డబ్బును తీసివేస్తాయి. అవి మీ బడ్జెట్ పరిధిలో ఉండటానికి, అప్పులను నివారించడానికి అనువైనవి. వడ్డీ ఛార్జీలు లేవు. అందుబాటులో ఉన్న నిధులకే ఖర్చును పరిమితం చేయడం ద్వారా బడ్జెట్ రూపకల్పనలో సహాయం చేయండి. పరిమిత రివార్డులు, క్యాష్‌బ్యాక్ ఆఫర్‌లు. %ఖూ×% చెల్లింపులు పెరగడం వల్ల వినియోగం తగ్గింది. రోజువారీ కొనుగోళ్లకు, ఆర్థిక క్రమశిక్షణను కాపాడుకోవడానికి డెబిట్ కార్డులు ఉత్తమమైనవి. డెబిట్ కార్డులు: , యాక్సిస్, ఇతరులు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై 10 శాతం వరకు తక్షణ తగ్గింపును అందిస్తున్నాయి. డెబిట్ కార్డులు రోజువారీ ఖర్చులకు, బడ్జెట్‌లో ఉండటానికి మంచివి.డెబిట్ కార్డులు.. డెబిట్ కార్డులు మీ బ్యాంక్ ఖాతా నుండి నేరుగా డబ్బును తీసివేస్తాయి. అవి మీ బడ్జెట్ పరిధిలో ఉండటానికి, అప్పులను నివారించడానికి అనువైనవి. వడ్డీ ఛార్జీలు లేవు. అందుబాటులో ఉన్న నిధులకే ఖర్చును పరిమితం చేయడం ద్వారా బడ్జెట్ రూపకల్పనలో సహాయం చేయండి. పరిమిత రివార్డులు, క్యాష్‌బ్యాక్ ఆఫర్‌లు. చెల్లింపులు పెరగడం వల్ల వినియోగం తగ్గింది. రోజువారీ కొనుగోళ్లకు, ఆర్థిక క్రమశిక్షణను కాపాడుకోవడానికి డెబిట్ కార్డులు ఉత్తమమైనవి. డెబిట్ కార్డులు: యాక్సిస్, %=దీూ% ఇతరులు ఈ-




కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై 10 శాతం వరకు తక్షణ తగ్గింపును అందిస్తున్నాయి. డెబిట్ కార్డులుక్రెడిట్ కార్డులు.. క్రెడిట్ కార్డులు మీరు ఒక నిర్దిష్ట పరిమితి వరకు డబ్బును అప్పుగా తీసుకోవడానికి అనుమతిస్తాయి, మీరు దానిని తరువాత తిరిగి చెల్లిస్తారు. చాలా కార్డులు ముఖ్యంగా పండుగ సీజన్లలో రివార్డులు, క్యాష్‌బ్యాక్, డిస్కౌంట్‌లను అందిస్తాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్ అందిస్తున్నాయి. వివిధ కొనుగోళ్లపై రివార్డ్ పాయింట్లు కూడా ఉంటాయి. అధిక విలువ కలిగిన వస్తువులకు ఆప్షన్ కూడా ఉంటుంది. ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు లేదా బహుమతులు వంటి పెద్ద వస్తువులకు క్రెడిట్ కార్డులు ఉత్తమమైనవి. క్రెడిట్ కార్డులు: వంటి బ్యాంకులు ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్, తక్షణ డిస్కౌంట్లు, 0 డౌన్‌పేమెంట్ అందిస్తున్నాయి.క్రెడిట్ కార్డులు.. క్రెడిట్ కార్డులు మీరు ఒక నిర్దిష్ట పరిమితి వరకు డబ్బును అప్పుగా తీసుకోవడానికి అనుమతిస్తాయి, మీరు దానిని తరువాత తిరిగి చెల్లిస్తారు. చాలా కార్డులు ముఖ్యంగా పండుగ సీజన్లలో రివార్డులు, క్యాష్‌బ్యాక్, డిస్కౌంట్‌లను అందిస్తాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్ అందిస్తున్నాయి. వివిధ కొనుగోళ్లపై రివార్డ్ పాయిం ట్లు కూడా ఉంటాయి. అధిక విలువ కలిగిన వస్తువులకు ఆప్షన్ కూడా ఉంటుంది. ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు లేదా బహుమతులు వంటి పెద్ద వస్తువులకు క్రెడిట్ కార్డులు ఉత్తమమైనవి. క్రెడిట్ కార్డులు: వంటి బ్యాంకులు ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్, తక్షణ డిస్కౌంట్లు, 0 డౌన్‌పేమెంట్ %జువీ×% అందిస్తున్నాయి.

# అహ్మదాబాద్‌లో కామన్వెల్త్ క్రీడలు



న్యూఢిల్లీ: భారత్‌లో మరో అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. ప్రతిష్ఠాత్మక కామన్వెల్త్ క్రీడలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా నిలవడం దాదాపు ఖరారైంది. 2030వ సంవత్సరంలో జరిగే ఈ క్రీడలకు అహ్మదాబాద్‌ను ఎంపిక చేయాలని కామన్వెల్త్ ఎగ్జిక్యూటివ్ (కార్యనిర్వహణ) బోర్డు ప్రతిపాదన చేసింది. వచ్చే నెల 26న స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ జనరల్ అసెంబ్లీలో దాదాపు పూర్తి సభ్యదేశాల అంగీకారంతో వేదిక ఖరారవుతుంది. ఇక ఈ క్రీడల ఆతిథ్యం కోసం నైజీరియాలోని అబూజా నగరం కూడా పోటీపడుతున్న విషయం తెలిసిందే. అయితే నైజీరియా 2034లో ఈ క్రీడల నిర్వహణకు వ్యూహాలు రూపొందించేందుకు తాము సహకరిస్తామని బోర్డు ఈ సందర్భంగా తెలిపింది. దీంతో భారత్‌కు ఆతిథ్య హక్కులు అప్పగించడం లాంఛనమేనని భావించాలి. కాగా 2010లో ఢిల్లీలో కామన్వెల్త్ క్రీడలు జరిగాయి. 2036 ఒలింపిక్స్‌ను అహ్మదాబాద్ వేదికగా నిర్వహించేందుకు గతేడాది అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి భారత్ తమ ఆసక్తి వ్యక్తీకరణ లేఖను అందించిన సంగతి తెలిసిందే. ఈ కామన్వెల్త్ క్రీడల కేటాయింపు జరిగితే అది ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో భారత్‌కు ఎంతో ఉపయుక్తమవుతుంది. ఒలింపిక్స్, ఆసియా క్రీడల తర్వాత క్రీడారంగంలో మూడో అతిపెద్ద ఈవెంట్‌గా కామన్వెల్త్ క్రీడలు భాసిల్లుతున్నాయి. కామన్వెల్త్ క్రీడలు మొదటి సారిగా 1930లో కెనడా వేదికగా జరిగాయి. అహ్మదాబాద్ ఈవెంట్‌తో ఈ మెగా క్రీడలు వందేళ్లు పూర్తి చేసుకోనుండడం విశేషం.

# ధనత్రయోదశి ముందు.స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు

ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్న బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడింది. ధన త్రయోదశి ముందు బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.



గురువారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,31,410గా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,21,690 వద్ద కొనసాగుతోంది. మరోవైపు వెండి ధరలు మళ్లీ పెరిగాయి. నిన్న హైదరాబాద్‌లో రూ. రూ.1.82 లక్షలకు తగ్గిన కిలో వెండి.. ఇవాళ రూ.1,86,000గా ఉంది.2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది.

# మిత్రమండలి అందరి అంచనాలను నిజం చేసిందా




సినిమా పేరు: మిత్రమండలితారాగణం: ప్రియదర్శి, నిహారిక ఎన్ఎం, రాగ్ మయూర్, విష్ణు ఓయి, ప్రసాద్ బెహరా.దర్శకత్వం: విజయేందర్నిర్మాతలు: కల్యాణ్ మంతెన, భానుప్రతాప, డా.విజేందర్‌రెడ్డి తీగలసమర్పణ: బన్నీవాస్‌విడుదలకు ముందే ప్రచారం మూలంగా ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. 'జాతిరత్నాలు' స్థాయిలో నవ్విస్తారనే నమ్మకం జనాలకు కుదిరింది. ఈ సినిమా ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వస్తుందా? చూద్దామా.. అని ఆడియన్స్ కూడా బాగానే ఎదురు చూశారు. పైగా నవ్వించడానికే అన్నట్టు సినిమా అంతా హాస్యనటులతో నింపేయడంతో కాస్త నవ్వుకోవడానికి 'మిత్రమండలి' కరెక్ట్ అని అంతా ఫిక్సయిపోయారు. ఇన్‌స్టా వీడియోల ద్వారా పాపులర్ అయిన నీహారిక ఈ సినిమాలో హీరోయిన్‌గా పరిచయం అవుతుండటం కూడా ఓ విధమైన ఆసక్తికి కారణం అయ్యింది. మొత్తంగా గురువారం 'మిత్రమండలి' థియేటర్లలోకి అడుగుపెట్టారు. మరి అందరి అంచనాలనూ నిజం చేశారా? లేదా? తెలుసుకునేముందు.. ముందు కథలోకి వెళ్దాం.కథనారాయణ ఆ ఊరి పెద్దమనిషి (వీటీ గణేశ్). తనకు అణువణువునా కులగజ్జి. కులాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే అవుదామనుకుంటాడు. ఇంతలో అతనికి అనుకోని షాక్ ఎదురవుతుం ది. తన కూతురు స్వేచ్ఛ (నిహారిక) వేరెవర్నో ప్రేమించి, ఇంట్లో నుంచి చెప్పకుండా పారిపో తుంది. ఈ విషయం బయట పొక్కితే తన కులం తనను వెలి వేస్తుందనే భయంతో ఆ ఊరి ఎస్ఐ సాగర్ (వెన్నెల కిశోర్)ని కలిసి సీక్రె ట్‌గా తన కూతుర్ని వెతకమని ప్రాధేయపడతా డు. తన కూతుర్ని ఎలాగైనా తీసుకొచ్చి తన పరువు కామడని వేడుకుంటాడు. ఇంతలో ఇంపార్టెంట్ క్యారెక్టర్ (సత్య) ఎంటరవుతాడు. అతని ద్వారా తన కూతురు మాయం కావడానికి ఓ నలుగురు కుర్రాళ్లు (ప్రియదర్శి, రాగ్‌మయూర్, విష్ణు ఓయి, ప్రసాద్ బెహరా) కారణం అని తెలుస్తుంది. ఆ నలుగురూ ఆ ఊళ్లో పనీపాటా లేని ఆవారా బ్యాచ్. అసలు స్వేచ్ఛకూ ఈ అవారా బ్యాచ్‌కూ గల సంబంధం ఏంటి? స్వేచ్ఛ కిడ్నాప్‌కి గురైందా? లేక లేచిపోయిందా? సాగర్ వీళ్లను పట్టుకున్నాడా? లేదా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథవిశ్లేషణ కేవలం నవ్వించడానికే తీసిన సినిమా ఇది. అయితే.. నవ్వించడం తేలికైన విషయం కాదు. ఏమాత్రం డోసు ఎక్కువైనా హాస్య కాస్తా అపహాస్యమై కూర్చుంటుంది. డోసు తగ్గితే.. ప్రయత్నం కాస్తా వృధా అవుతుంది. కామెడీ అంటే.. కొలత ప్రకారం ఉండాలి. అది అందరికీ సాధ్యం కాదు. దర్శకుడు సక్సెస్ అయ్యాడని చెప్పాలి. కథలో ఎక్కడా లాజిక్ అనేదే కనిపించదు. అందరూ నవ్వించడానికి ప్రయత్నిస్తుంటారు. ఆ ప్రయాత్నాల్లో కొన్ని సక్సెస్ అయ్యాయి. కొన్ని మిస్ ఫైరయ్యాయి. కథలో కామెడీ ఉంటే సినిమా ఎక్కువ కాలం జనాల హృదయాల్లో నిలుస్తుంది. ఈ సినిమా కథ విషయంలో డైరెక్టర్ ఇంకాస్త శ్రద్ధ పెడితే బావుండేది. ఇందులో నటించిన నటులంతా నవ్వించడంలో ఆరితేరినవారే. వారంతా తమ పని తాము చేసుకుపోయారు. అందరూ కష్టపడ్డారు. నవ్వించడానికి ప్రయత్నించారు. ముఖ్యంగా 'ఇంపార్టెంట్ క్యారెక్టర్' అంటూ వచ్చిన సత్య కామెడీ సినిమాకు హైలైట్.నటీనటులు ప్రియదర్శి, రాగ్‌మయూర్, విష్ణు ఓయి, ప్రసాద్ బెహరా అందరూ ఎప్పటిలాగే తమ పాత్రలకు న్యాయం చేశారు. తమదైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. అయితే.. ప్రతి విషయాన్నీ అందరూ అరిచి చెప్పడం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. ఇక వెన్నెల కిశోర్, సత్య, వీటీ గణేశ్ అందరూ కూడా ఎప్పటిలాగా తన పాత్రలకు న్యాయం చేశారు. ఇక నిహారిక ఎన్ఎం కథానాయికగా ఆకట్టుకున్నది. అభినయంతోపాటు అందంతో కూడా మెప్పించింది.సాంకేతికంగా.దర్శకుడు కథ, కథనాల విషయంలో ఇంకాస్త జాగ్రత్త పడితే బావుండేది. అయితే.. ఉన్నంతలో జోష్‌గా కథను నడిపించాడు. అంతమంది నటులతో పనిచేయించుకోవడం కూడా అభినందించదగ్గ విషయమే. ధ్రువన్ సంగీతం బావుంది. పాటలు వినడానికీ, చూడ్డానికీ కూడా బావున్నాయి. నేపథ్య సంగీతం కథనానికి తగ్గట్టుగా ఉంది. ఛాయాగ్రహణం చెప్పుకోదగ్గంత గొప్పగా లేదు. ఎడిటర్‌కు ఇంకాస్త పని ఉందని అనిపిస్తుంది. మొత్తంగా కామెడీ సినిమాలను ఇష్టపడే వాళ్లకు 'మిత్రమండలి' నచ్చొచ్చు.బలాలుద్వితీయార్ధం సత్య కామెడీబలహీనతలుకథ, అంతగా మెప్పించలేని హాస్యంరేటింగ్ 2.75/5

# అప్పుడిని కోల్పోయా షోలో కన్నీళ్లుపెట్టుకున్న బ్రహ్మానందం



తెలుగు సినీ పరిశ్రమలో హాస్యబ్రహ్మగా చరగాని సంతకం చేశారు బ్రహ్మానందం. ఆయన పేరు వింటేనే ప్రేక్షకుల పెదవుల పై కొన్ని దశాబ్దాలుగా వందలాది సినిమాల్లో నటిస్తూ ఎంతో మంది హృదయాల్లో చోటు సంపాదించుకున్నాడు. తెలుగులోనే కాకుండా దేశవ్యాప్తంగా స్టార్ హీరోలతోపాటు పాపులారిటీ అందుకున్న కమెడియన్ ఆయన. అలాగే స్టార్ హీరోల కంటేఎక్కువగా పారితోషికం తీసుకున్న హాస్యనటుడు కావడం విశేషం. ఇప్పటివరకు దాదాపు 1200లకు పైగా సినిమాల్లో నటించి గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించుకున్నారు. తన ప్రత్యేకమైన ఎక్స్‌ప్రెషన్స్, పర్ఫెక్ట్ టైమింగ్, నవ్వించే డైలాగ్స్‌తో 30 ఏళ్లుగా కోట్లాది మంది అభిమానులను అలరించాడు. సినీ హాస్య ప్రపంచంలో ఆయన లెజెండ్ గా చేసింది తన అద్భుతమైన నటనే.ఎంత పని చేశావ్ అమ్మడు! హీరోయిన్ వల్ల ఆగిపోయిన అభిమాని పెళ్లి..! కారణం తెలిసి షాక్ తిన్న బ్యూటీతెలుగు లెక్చరర్ అయిన బ్రహ్మానందం హాస్యం, యాక్టింగ్ పట్ల ఆసక్తి ఉండడంతో సినీరంగంవైపు అడుగులు వేశారు. కమెడియన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత లెజెండ్రీ కమెడియన్ గా మారారు. ఎంతో మందికి బ్రహ్మానందం గురువు. ఇండస్ట్రీలోనే కాదు.. సోషల్ మీడియాలో మీమర్స్ కు కూడా బ్రహ్మానందం గురువు అయ్యారు. నెటిజన్స్ బ్రహ్మానందం గారిని మీమ్ గాడ్ అని పిలుస్తూ ఉంటారు. ఇటీవల బ్రహ్మానందం సినిమాల స్పీడ్ తగ్గించారు. అడపదడపా సినిమాలు చేస్తున్నారు బ్రహ్మానందం.అప్పుడు క్యూట్.. ఇప్పుడు యమా హాట్..! పాపను కొంచం పట్టించుకోండయ్యా.అలాగే పలు టీవీ షోల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఆహాలో లో స్ట్రీమింగ్ అవుతున్న తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4కు హాజరయ్యారు బ్రహ్మానందం..ఈ ఎపిసోడ్ లో బ్రహ్మానందం తనదైన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. కాగా ఈ ప్రోమో చివరిలో బ్రహ్మానందం కన్నీళ్లు పెట్టుకోవడం చూడొచ్చు. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం గురించి హోస్ట్ అడగ్గా.. ఆయనతో ఎంతో పెద్ద అనుబంధం ఉంది.. కుటుంబంతో సాన్నిహిత్యం ఉన్న మనిషి, మంచి మనిషి బాలసుబ్రహ్మణ్యం అంటూ చెప్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు బ్రహ్మానందం.

## ఏముంది కదా ఈషా రెబ్బా ఈ డ్రెస్‌లో అదిరిందబ్బా

అందాల ముద్దుగుమ్మ ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా షర్ట్ బటన్స్ విప్పేసి, తన అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది.అందం, బ్యూటి ఈషా రెబ్బ గురించి ఎంత చెప్పినా తక్కువే. అంతక ముందు, ఆ తర్వాత అనే సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది.తెలుగు అందం, బ్యూటి ఈషా రెబ్బ గురించి ఎంత చెప్పినా తక్కువే. అంతక ముందు, ఆ తర్వాత అనే సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది.ఈ మూవీ తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించింది, అలాగే కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా కూడా చేసి మెప్పించింది. అయితే ఈ బ్యూటీ తన నటనతో మంచి మార్కులు కొట్టేసినప్పటికీ అవకాశాలు మాత్రం నిల్ అని చెప్పాలి.ఈ మూవీ తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించింది, అలాగే కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా కూడా చేసి మెప్పించింది. అయితే ఈ బ్యూటీ తన నటనతో మంచి మార్కులు కొట్టేసినప్పటికీ అవకాశాలు మాత్రం నిల్ అని చెప్పాలిబండిపోటు, సవ్యసాచి, అంతకముందు, ఆ తర్వాత, జీవితం అందంగా ఉంది, అరవింద సమేత, బెంగాల్ టైగర్, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఆహానా పెళ్లంట ఇలా చాలా చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది. బండిపోటు, సవ్యసాచి, అంతకముందు, ఆ తర్వాత, జీవితం అందంగా ఉంది, అరవింద సమేత, బెంగాల్ టైగర్, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఆహానా పెళ్లంట ఇలా చాలా చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది.యినప్పటికీ ఈ అమ్మడుకు తెలుగులో అంతగా అవకాశాలు రాలేదనే చెప్పాలి. దీంతో ఈ బ్యూటీ కోలీవుడ్ చెక్కేసి, అక్కడ తన నటనతో , అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసి, మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. దీంతో ఈ చిన్నదానికి అక్కడ వరసగా ఆఫర్స్ వస్తున్నట్లు సమాచారం.అయినప్పటికీ ఈ అమ్మడుకు తెలుగులో అంతగా అవకాశాలు రాలేదనే చెప్పాలి. దీంతో ఈ బ్యూటీ కోలీవుడ్ చెక్కేసి, అక్కడ తన నటనతో , అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసి, మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. దీంతో ఈ చిన్నదానికి ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, షర్ట్ బటన్స్ విప్పేసి, అదిరిపోయే స్టైల్‌లో క్రేజీ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, బటన్స్ విప్పేసి, అదిరిపోయే స్టైల్‌లో క్రేజీ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.




# మిల్కీ అందానికి పడిపోవాల్సిందే



మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ఎంత చెప్పినా తక్కువే. తాజాగా ఈ బ్యూటీ ట్రెండీ డ్రెస్‌లో డిఫరెంట్ లుక్‌లో ఉన్న ఫొటోస్ తన ఇన్ స్టాలో షేర్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్అందాల ముద్దుగుమ్మ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం, శ్రీ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ అనతి కాలంలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించుకుంది.అందాల ముద్దుగుమ్మ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం, శ్రీ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ అనతి కాలంలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించుకుందిహ్యాప్పీడేస్ మూవీతో మంచి క్రేజ్ సొంతం చేసుకొని అక్కినేని నాగచైతన్య సరసన 100% లవ్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక ఈ మూవీ తర్వాత తమన్నాకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి.హ్యాప్పీడేస్ మూవీతో మంచి క్రేజ్ సొంతం చేసుకొని అక్కినేని నాగచైతన్య సరసన 100% లవ్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక ఈ మూవీ తర్వాత తమన్నాకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి.ముఖ్యంగా రామ్ చరణ్, అల్లు అర్జున్, ప్రభాస్, జూనియర్ ఎన్టీ ఆర్ ఇలా ప్రతి ఒక్కరి సినిమాలో ఛాన్స్ కొట్టేసి, అందరి స్టార్ హీరోల సరసన ఆడి పాడింది. కొన్ని రోజుల పాటు తెలుగు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది ఈ ముద్దుగుమ్మ.ముఖ్యంగా రామ్ చరణ్, అల్లు అర్జున్, ప్రభాస్, జూనియర్ ఎన్టీ ఆర్ ఇలా ప్రతి ఒక్కరి సినిమాలో ఛాన్స్ కొట్టేసి, అందరి స్టార్ హీరోల సరసన ఆడి పాడింది. కొన్ని రోజుల పాటు తెలుగు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది ఈ ముద్దుగుమ్మ.ఇక తర్వాత తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చెక్కేసిన విషయం తెలిసిందే. అక్కడ పలు సినిమాలు, స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ఇక తర్వాత తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చెక్కేసిన విషయం తెలిసిందే. అక్కడ పలు సినిమాలు, స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, జీన్స్ తో ప్రత్యేకంగా తయారు చేయించిన డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ తన వైపుకు లాక్కుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, జీన్స్ తో ప్రత్యేకంగా తయారు చేయించిన డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ తన వైపుకు లాక్కుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# హీరోయిన్‌ని జుట్టు పట్టుకోని లాగిన ప్రదీప్ రంగనాథన్



తమిళ యంగ్ హీరో, దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ () తన సహనటి మమితా బైజు () జుట్టు పట్టుకుని లాగాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా ప్రదీప్ హీరోగా నటించిన తాజా చిత్రం 'డ్యూడ్' (). తమిళంతో పాటు తెలుగులో ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగులో ప్రీ రిలీజ్ వేడుకను ఏర్పాటు చేశారు మేకర్స్. అయితే ఈ వేడుకలో యాంకర్ ఫన్నీ టాస్క్ ఇవ్వగా.. ప్రదీప్ రంగనాథన్ తన సహనటి మమితా బైజు జుట్టును పట్టుకుని కొద్ది దూరం లాగాడు. దీంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. అయితే ఈ వీడియోపై కొందరూ నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. మరికొందరూ ప్రదీప్‌కి మద్దతుగా నిలుస్తున్నారు. మమితా బైజుకి లేని ఇబ్బంది మీకు ఎందుకు అంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు.

# ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్




మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. అందరికీ హాయ్. ఈరోజు చాలా బాధగా ఉంది. ఒక ఏడాదిగా చాలా రాడికల్ అండ్ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాను. ఒక వింత మనిషి బుర్రలో బతుకుతున్నాను. ఎల్లుండి సినిమా రిలీజ్ కాబోతుంది. వరుణ్ అనే క్యారెక్టర్ కి గుడ్ బై చెప్పేయాలి. నేను ఎందుకు ఆ క్యారెక్టర్ గురించి అంత పర్టికులర్ గా చెప్తున్నాను అంటే సినిమా చూస్తున్నప్పుడు మీకు అర్థం అవుతుంది. వెరీ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. అందుకే లాస్ట్ టైం వరుణ్ లాగా ఉందామనుకుంటున్నాను. అందుకే తన దగ్గరికి వెళ్లి తన షర్ట్ కూడా తీసుకొచ్చాను. వరుణ్ నాకు రెండు కండిషన్స్ పెట్టాడు. ఇక్కడున్న ఆడపిల్లలు అందరితో మాట్లాడమన్నాడు. అమ్మాయిలతోనే సృష్టి మొదలైంది. మేము మీ ముందు చాలా నిమిత్త మాత్రులం. మేము ఏదైనా చిన్న తప్పు చేసినా మీరు పెద్దమనుసు చేసి క్షమించేయాలి. మీరు గొప్ప మేము గొప్ప అని డిస్కషన్ లేదు. మీరే గొప్ప. మీ వల్ల మేము గొప్ప. ఇప్పుడు బాయ్స్ తో మాట్లాడదాం. ఎప్పుడైనా ఒక అమ్మాయి మీ మనసు విరగ్గొట్టి వెళ్లిపోతే వెళ్లిపోనివ్వండి. లేదు అలా కాదు ఆమె వెంట పడితే మాత్రం మీ మీద మీకున్న మర్యాద పోతుంది. అబ్బాయిలకి సెల్ఫ్ రెస్పెక్ట్ ఎవరెస్టులో ఉండాలి.మనసు విరుగుతుంది, బాధేస్తుంది. రానివ్వండి. అసలు కథ అక్కడే మొదలవుతుంది. అప్పుడు వరుణ్ లాంటివాడు మీ నుంచి బయటకు వస్తాడు. మన ఎమోషన్స్ మన కంట్రోల్ లో ఉండాలని అర్థమవుతుంది. పవర్ కంట్రోల్ మనసులో మెయింటైన్ అవ్వాలి. ఇంకేమైనా డౌట్లు మిగిలిపోయి ఉంటే అక్టోబర్ 17న థియేటర్స్ కి వచ్చి తెలుసు కదా సినిమా చూడండి. ఈ సినిమాలో వరుణ్ అనే క్యారెక్టర్ ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్, సైకలాజికల్ వైలెన్స్ ని జనరేట్ చేస్తాడు. అది నా ప్రామిస్ .బెర్ముడా ట్రయాంగిల్ మీద నుంచి షిప్ వెళ్లిన ఎయిర్ క్రాఫ్ట్ వెళ్ళినా దానిలోకి లాగేసుకుంటుంది. తెలుసు కదా కూడా అలాంటి లవ్ ట్రయాంగిల్. ఈ సినిమా చూసిన వాళ్ళందరినీ కూడా అది లాగేస్తుంది. వరుణ్ క్యారెక్టర్ కి గుడ్ బై చెప్పడం నిజంగా బాధగా ఉంది. అందరికీ దీపావళి శుభాకాంక్షలు. పండక్కి నాలుగు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ప్రియదర్శి మిత్రమండలి, కిరణ్ అబ్బవరం కే ర్యాంప్, ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్, సిద్దు జొన్నలగడ్డ తెలుసు కదా. మంచి సినిమా విన్ అవ్వాలని కోరుకుంటున్నాను.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567